





visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 6 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 161
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ ద్వాదశి ఉ.7.38, త్రయోదశి ఉ.5.14 వృర్జం రా.7.28 నుంచి 8.58 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.25 వరకు

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



5లో

● 21 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 1 పాయింట్ కోల్పోయిన నిఫ్టీ ● 2 శాతానికిపైగా లాభపడ్డ కోటక్ బ్యాంక్ షేరు విలువ

## సింగిల్‌గా వస్తానని శవాలతో వస్తున్నాడు



● 2014లో తండ్రి, 2019లో బాబాయి శవంతో రాజకీయం ● ఇప్పుడు పెన్షనర్లను వాడుకుని లబ్ధి పొందాలని జగన్ కుట్ర ● జగన్ తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన నారా లోకేష్

వివరాలు-2లో

# ప్రతి ఇంటికి లక్ష

### కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల

● వాషింగ్ మెషిన్‌లా మారిన బీజేపీ ● పేదలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటన ● పార్టీ కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ● యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక న్యాయ్. నారీ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్‌లకు ప్రాధాన్యం ● మోడీ అంటే నిరంకుశం నియంతృత్వం ● కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శలు



కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ను పేదలకు అంకితం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. శుక్రవారం బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి, పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్రలో 5 పిల్లర్లపై దృూఎష్టి పెట్టామని చెప్పారు. అవి యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక న్యాయ్. నారీ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్ అని ఆయన వివరించారు.

వివరాలు-6లో

## ప్రతిష్ఠాత్మకంగా జనజాతర

● తుక్కుగూడ సెంటిమెంట్ కలిసొచ్చేనా ● కాంగ్రెస్ మేనిఫెస్టో సభకు సర్వం సిద్ధం ● అంతా తానై వ్యవహరించిన టిపిసిసి అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి ● కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంచలన హామీలు ● అధికారంలోకి వస్తే ఎన్డీయేకి చుక్కలే



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధమైంది. రాజు ప్రాంగణం పేరిట సంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ వద్ద జాతీయస్థాయిలో ఈ సభను ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నారు.

## వేల కోట్ల జాగిర్దార్
# భూములు హాంఫట్

● మృతిచెందిన జాగిర్దార్‌ను కాగితాల్లో మళ్ళీ పుట్టించిన 'డూప్లికేట్' గాళ్ళు ● బాచుపల్లిలో '150' ఎకరాలు కొల్లగొట్టిన 'డూప్లికేట్' ముఠా ● జాగిర్దార్ భూముల్లో వెలిసిన వెలుస్తున్న ఆకాశహర్మ్యాలు ● సీసీఎల్ఏ ఉన్నతాధికారి, నిర్మాణ కంపెనీల ప్రధాన పాత్ర



3లో

అవినీతిలో మునిగిన అధికారుల అండతో జాగిర్దారు భూములయితేనేమిటి ఇంకే భూములైతే తమకేంటి వేలాది కోట్ల భూములను కొల్లగొట్టడమే తమ జాగిర్దారులా అక్రమార్జన పరులు తెగబడ్డారు. ఒకటి కాదు రెండు కాదు దాదాపు 150 ఎకరాల జగిర్ధార్ల భూములను కొల్లగొట్టిన ఓ ముఠా ఏకంగా 2 వేల కోట్లను కొల్లగొటింది. మృూఎతిచెందిన జాగిర్ధార్ ప్లేస్ లో ఓ డూప్లికేట్ జాగిర్ధార్ ను కాగితాల్లో పుట్టించిన కేటుగాళ్ళు తద్వారా రెవెన్యూ రికార్డుల్లో డూప్లికేట్ జాగిర్ధార్ ను ఎక్కించి ఆ పై పట్టాలు, పాస్ బుక్ లు, నాలా కన్వర్షన్ , రిజిస్ట్రేషన్లు చేసేసి బడా నిర్మాణ కంపెనీలకు సదరు భూములను విక్రయించి వేల కోట్లను దోచేశారు..

## పెన్షన్లపై పేటెంట్
# హక్కు టీడీపీదే

● ప్రతి ఇంటికీ పెద్ద కొడుకునవుతా ● నేరుగా ఇంటికే పెన్షన్ అందిస్తా ● నాది సమాజ హితం....జగన్‌ది స్వార్థం ● పెన్షన్ దారుల మరణాలకు జగన్ బాధ్యత వహించి సీఎంగా తప్పుకోవాలి ● రాజకీయ స్వార్థంతో జగన్ కుట్రలు చేసి వృద్ధుల ప్రాణాలు తీశారు ● మీడియా సమావేశంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు

రాజకీయ కుట్రతో పెన్షన్ దారుల మరణాలకు కారకుడైన జగన్ సీఎం పదవికి రాజీనామా చేసి తక్షణమే వైదొలగాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలతో ప్రజల ప్రాణాలు తీస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో శుక్రవారం చంద్రబాబు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో చేసే మంచి పనులతో ఓట్లు అడగాలి.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఎన్నికల్లో ఓడినందుకు మనల్నే అలా అంటున్నారా సార్

## 10 వేల మందితో
# మేడిగడ్డ ముట్టడి

● ముహూర్తం ఫిక్స్ ● రైతులకు కేసీఆర్ పిలుపు

తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో నీటి ఎద్దడి చోటు చేసుకోగా పంటలు ఎండిపోతున్న పరిస్థితులపై బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ దృూఎష్టిసారించి శుక్రవారం పొలం బాట పట్టారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలించారు.



3లో

## బాబాయిని చంపిన వాళ్లనే శిక్షించలేని
# నువ్వేం నాయకుడివి?

● జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న ● ఐదేళ్లయినా నిందితులకు శిక్ష పడలేదు ● అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? ● వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఓ వైపు - వైఎస్ వివేకాను చంపిన వ్యక్తి మరో వైపు ● తేల్చుకోవాల్సింది ప్రజలేనని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు



2లో

## సిబిఐకి
# గ్రీన్ సిగ్నల్

● కవితను ప్రశ్నించేందుకు ఒకరోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ● ప్రశ్నించే సమయంలో మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు ● విచారణలో అన్ని నిబంధనలు పాటించాలని సూచన

ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు సీబీఐకు అనుమతి లభించింది.



3లో



## వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా

అనంతవరం :ఏపీలో ఎన్నికలకు ముందు అధికార వైఎస్సార్‌సీపీకి గట్టి దెబ్బ తగిలింది. మరో ఎమ్మెల్సీ పార్టీకి గుడ్ బై చెప్పారు. హిందూపురం నేత, ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ పార్టీకి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను మండలి ఛైర్మన్‌కు పంపించారు. రాజీనామా లేఖను వెంటనే ఆమోదించాలని లేఖలో మండలి ఛైర్మన్‌ను కోరారు. మరోవైపు పార్టీలో తనకు ప్రాధాన్యం దక్కలేదనే భావనతోనే మహ్మద్ ఇక్బాల్ రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికల్లో మహ్మద్ ఇక్బా.. హిందూపురం అసెంబ్లీ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. టీడీపీకి కంచుకోటగా ఉన్న హిందూపురం నియోజకవర్గంలో అప్పటి ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణకు గట్టిపోటీ ఇచ్చారు మహ్మద్ ఇక్బాల్. సుమారు 75 వేల ఓట్లు సాధించారు. బాలయ్యకు గట్టిపోటీ ఇవ్వటంతో వైసీపీ అధిష్టానం సైతం మహ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ పదవికి ఇచ్చి గౌరవించింది . అలాగే హిందూపురం వైసీపీ ఇంఛార్జిగా నియమించింది. అయితే వర్గపోరు కారణంగా ఇంఛార్జి పదవిని ఇక్బాల్ కోల్పోయారు. ఆయన స్థానంలో దీపిక అనే బీసీ సామాజికవర్గ నేతను వైసీపీ అధిష్టానం హిందూపురం వైసీపీ ఇంఛార్జిగా నియమించింది. అయితే ఇటీవల అభ్యర్థులను ప్రకటించిన వైఎస్ జగన్.. దీపికకే టికెట్ ఖరారు చేశారు. అప్పటి నుంచి మహ్మద్ ఇక్బాల్ అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. టికెట్ ఇవ్వకపోవటంతో పాటుగా పార్టీలో ప్రాధాన్యం దక్కలేదని మహ్మద్ ఇక్బాల్ అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఈ విషయంలోనే గత కొన్ని రోజులుగా మౌనంగా ఉన్న మహ్మద్ ఇక్బాల్.. శుక్రవారం పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. మరోవైపు ఇప్పటికే జంగా కృష్ణమూర్తి, వంశీకృష్ణ వంటి ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేశారు.

# పెన్షన్లపై పేటెంట్ హక్కు టీడీపీదే

- ప్రతి ఇంటికీ పెద్ద కొడుకునవుతా • నేరుగా ఇంటికే పెన్షన్ అందిస్తా • నాది సమాజ హితం జగన్‌ది స్వార్థం • పెన్షన్ దారుల మరణాలకు జగన్ బాధ్యత వహించి సీఎంగా తప్పుకోవాలి • రాజకీయ స్వార్థంతో జగన్ కుట్రలు చేసి వృద్ధుల ప్రాణాలు తీశారు • శవాలతో నీచ రాజకీయాలు చేయడం జగన్ నైజం • అధికారంలోకి రాగానే ఇంటింటికీ రూ.4 వేల పెన్షన్ • పెంచబోయే పెన్షన్ ఏప్రిల్, మే, జూన్ మాసాలకూ వర్తింపు • మీడియా సమావేశంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజకీయ కుట్రతో పెన్షన్ దారుల మరణాలకు కారకుడైన జగన్ సీఎం పదవికి రాజీనామా చేసి తక్షణమే వైదొలగాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలతో ప్రజల ప్రాణాలు తీస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో శుక్రవారం చంద్రబాబు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో చేసే మంచి పనులతో ఓట్లు అడగాలి. కానీ తప్పుడు ప్రచారాన్ని చేసి లబ్ధిపొందడం సరికాదు. వైసీపీ డీఎన్ఏలోనే శవరాజకీయాలు ఉన్నాయి. తండ్రి చనిపోతే దాన్ని రాజకీయ లబ్ధికి వాడుకున్నారు. గత ఎన్నికల్లో బాబాయిని చంపి నెపం మాపై నెట్టి సానుభూతితో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వృద్ధులను చంపేసి రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఈ దురుద్దేశంలో అధికారుల పాత్ర కూడా ఉంది. 1వ తేదీన ఇవ్వాల్సిన పెన్షన్ ఎందుకివ్వలేదు. ఓడిపోతామన్న భయంతోనే అప్పు తెచ్చిన డబ్బులను కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టారు. మార్చితో బడ్జెట్ ముగుస్తుంది...దీంతో ముందే నిధులు ఖాతా నుండి తీసుకోవాలి. దీన్ని ముందే గమనించి డబ్బులు డ్రా చేసి పెన్షన్లు అందిస్తే ఇబ్బందులు ఉండవు. స్వార్థ రాజకీయాల కోసం ఖజానా ఖాళీ చేసి 1వ తేదీన ఇవ్వలేదు. ఏప్రిల్ 3వ తేదీన ఇస్తామని మార్చి 27న సర్క్యులర్ ఇచ్చారు. వాలంటీర్లను పెన్షన్ పంపిణీలో జోక్యం చేసుకోకూడదని మాత్రమే ఎలక్షన్ కమిషన్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప వాలంటీర్లు మాత్రమే పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ చెప్పింది. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదు. మార్చి 30వ తేదీన ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇస్తూ పెన్షన్ల పంపిణీలో వాలంటీర్లతో కాకుండా ప్రభుత్వ ఉద్యోగులతో ఇచ్చేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. వాలంటీర్లను ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని పన్నాగం చేశారు. ఇన్నాళ్లూ మీటింగ్ లకు రాకపోతే పథకాలు తొలగిస్తూ బెదిరించారు. రాజీనామా చేసిన వాలంటీర్ల నియామకాలపైనే తన తొలిసంతకం అని జగన్ సిగ్గులేకుండా చెప్పాడు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని మేము మొదటి నుండి కోరుతున్నాం. వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు...మేము వచ్చిన తర్వాత కూడా వ్యవస్థను కొనసాగిస్తాం. మంచి చదువున్న వారికి కెరీర్ బిల్డ్ చేస్తాం. మళ్లీ ఈ ప్రభుత్వం రావడం లేదు. రాజీనామా చేసిన వాలంటీర్లకు ఉద్యోగాలు రావు. మీ రాజకీయం కోసం వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. వాలంటీర్లపై కేసులు పెడితే ఉద్యోగాలు వస్తాయా.? నా హయాంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులతో పెన్షన్లు పంపిణీ చేశాను. నేడు రాష్ట్రంలో 1.35 వేల మంది వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఉన్నారు. వారితో పెన్షన్లు అందిస్తే ఒక్క రోజులోనే ఇవ్వొచ్చు. నేను ఇటీవల సీఎస్, ఈసీతో కూడా మాట్లాడాను. పంపిణీ చేసే వ్యవస్థ ఉంది. ఈ ప్రభుత్వం కావాలనే ఇబ్బంది పెట్టేందుకు చూస్తోందని చెప్పా. ఇంటింటికీ వెళ్లి పెన్షన్ అందిస్తామని చెప్పారు. మరి ఎందుకు చేయలేదు.? 1వ తేదీన ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయా. లేవు. 3వ తేదీ సాయంత్రం డబ్బులు విడుదల చేశారు. రెండు రోజుల పాటు రమ్మనడం. వెళ్లమనడం చేశారు. మంచాలు, వీల్ ఛైర్లో తీసుకురావడం రాజకీయ విన్యాసం కాక మరేమిటి.? అని ప్రశ్నించారు.

పెన్షన్లపై పేటెంట్ హక్కు టీడీపీదే : ఎన్టీఆర్ రూ.30లతో పెన్షన్ విధానాన్ని తెచ్చారు. తర్వాత నేను రూ.75 చేశా. 2004లో రాజశేఖర్ రెడ్డి వచ్చి రూ.200 చేశారు. 2014లో నేను మళ్లీ వచ్చాక రూ.1000 ఒకేసారి పెంచాను. ఖర్చులు పెరిగాయని ఆలోచించి రూ.2 వేలు చేశాను. నువ్వు వచ్చాక ఇచ్చింది ఎంత ఐదేళ్లలో వెయ్యి పెంచావు. ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పి ఆదుకున్నా. ఒక నెలలో తీసుకోకపోయినా మరో నెలలో తీసుకునే వెసులుబాటు కల్పించాం. రాష్ట్రంలో ఎక్కడున్నా పెన్షన్ తీసుకునే విధానాన్ని తీసుకొచ్చా. కానీ జగన్ నీచాతి నీచంగా ప్రవర్తిస్తున్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదన్న ఉద్దేశంతో ఈసీ ఇచ్చిన ఆదేశాలను వక్రీకరించారు. దీనిపైనా ఈసీ చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ అధికారాలు పరిమితిలో ఉంటాయి. వాలంటీర్లు లేకపోతే పంచాయతీ, సచివాలయ అధికారులు ఏమయ్యారు.? ఒక్కొక్కరు 50 ఇళ్లకు ఇవ్వొచ్చు. ఎందుకు ఇవ్వలేదు.? సైకో సీఎం ఇవ్వొద్దని అడ్డపెడితే అధికార యంత్రాంగం చేస్తుందా.? జగన్ తో సీఎస్ జవహర్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ధనుంజయ్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధరరెడ్డి కలిసి ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలు తీశారు. సీఈసీ దీనిపై విచారణ చేయాలి. నేను మెగా డీఎస్సీపై తొలిసంతకం పెడతానని చెప్పా. జగన్ వాలంటీర్ల నియామకాలపె సంతకం పెడతా అన్నాడు. నాది సమాజ హితం..జగన్ ది స్వార్థం. దుర్మార్గపు ఆలోచనతో ఈ ప్రభుత్వం ప్రజల్ని ఇబ్బంది పెట్టి దాన్ని ప్రతిపక్షాలపై నెట్టడం అత్యంత నీచం. రాజకీయ స్వార్థం కోసం ప్రభుత్వమే కుట్రలు చేసి ప్రజల ప్రాణాలు తీసి ప్రతిపక్షాలపై నెట్టి నీచరాజకీయం చేస్తోంది. వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం ఇచ్చి పేరు తెచ్చుకుంటుంది. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వమే ఇబ్బంది పెట్టడం బాధాకరం అని అన్నారు.

పెంచబోయే పెన్షన్ ఏప్రిల్, మే, జూన్ మాసాలకూ వర్తింపు : మేము పెంచబోయే పెన్షన్ ఏప్రిల్, మే, జూన్ మాసాలకు కూడా వర్తిస్తుంది. మూడు నెలలకు పెంచిన పెన్షన్ రూ.3 వేలను రూ.4 వేలతో కలిపి ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తాం. అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి పథకం ఇవ్వడం నా బాధ్యత. జగన్ మాయల ఫకీరు కంటే దారుణం. ఎప్పుడు వచ్చి ఎవరి నెత్తిన చేయిపెట్టి, ఎవర్ని శవం చేస్తాడో తెలీదు. పెన్షన్లపై పేటెంట్ హక్కు టీడీపీదే. అధికారంలోకి రాగానే అర్హులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వబోతునున్నాం. డప్పు కళాకారులకు పెన్సన్ తొలగించారు. తటస్థులకు తొలగించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా ఇంటికొచ్చి పెన్షన్ అందిస్తా. ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజలకు వివరిస్తాం. సైకోలు తాత్కాలికంగా ఆనందపడతారు. కానీ అంతిమంగా ధర్మమే గెలుస్తుంది. బకాసురుడు, రావణాసురుడు, దుర్యోధనుడు, ఎంతో మంది రాక్షసులను చూశాం..వాళ్లు కూడా చివరకు శిక్ష అనుభవించారు. జగన్ ఒక దుర్మార్గుడు. స్వార్థం కోసం ఎప్పుడూ లేని విధంగా అధికార యంత్రాగాన్ని ఉపయోగించుకున్నారు. వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే. తప్పుడు పనులు చేసి అనవసరంగా ఇరుక్కోవద్దు. అని చంద్రబాబు సూచించారు.

టీడీపీలో చేరిన పలువురు నేతలు : చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం జడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి శుక్రవారం టీడీపీలో చేరారు. తన భర్త నంగా బాబురెడ్డి, అనుచరులతో కలిసి వచ్చి నల్లజర్లలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ వులవర్తి నాని, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్‌గా వస్తానని శవాలతో వస్తున్న జగన్

- 2014లో తండ్రి, 2019లో బాబాయి శవంతో రాజకీయం • ఇప్పుడు పెన్షనర్లను వాడుకుని లబ్ధి పొందాలని జగన్ కుట్ర • జగన్ తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన నారా లోకేష్ • 2 వేల మందితో టిడిపిలో చేరిన తాడిశెట్టి మురళి • లోకేష్ సమక్షంలో టిడిపిలోకి అనంతపురం నేతలు రాష్ట్రం కోసం కలిసి వచ్చేవారందరికీ యువనేత ఆహ్వానం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి ఎన్నికకు సింగిల్ వస్తానని చెబుతున్న జగన్ శవాలతో వస్తున్నారు. 2014లో తండ్రి శవాన్ని వాడుకున్నారు, 2019లో బాబాయి శవాన్ని వాడుకున్నారు, ఇప్పుడు పెన్షనర్లను వాడుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని యువనేత నారా లోకేష్ మండిపడ్డారు. ఉండవల్లి నివాసంలో గుంటూరు కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్ సహా పలువురు ముఖ్యనేతలు లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ పసువు కండువాలు కప్పి యువనేత పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి గొప్ప నటుడు. 2019లో బాబాయిని లేపేసాడు, ఇప్పుడు పెన్షన్ పేరుతో వృద్ధులను చంపేందుకు సిద్ధపడ్డాడు. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడంతో పాటు పెన్షన్, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వాలంటీర్లతో ఇంటివద్దకే అందిస్తాం. చంద్రబాబునాయుడు 2019లో హామీ ఇవ్వకపోయినా పెన్షన్ ను రూ.వెయ్యి నుంచి 2వేలకు పెంచారు. జగన్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు. జగన్ పాలనలో ఎన్నడూ లేనివిధంగా బీసీ సోదరులపై 26వేలకు పైగా అక్రమ కేసులు నమోదు చేశారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్ నాథ్ గౌడ్ అనే బాలుడుని పెట్రోల్ పోసి దారుణంగా చంపారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం. అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకం పునరుద్ధరించి నాణ్యమైన పనిముట్లు అందజేస్తాం. గత టీడీపీ పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదు. రంజాన్ తోఫా, షాదీ ఖానాల నిర్మాణం, రంజాన్ సమయంలో మసీదుల మరమ్మతులకు నిధులు, దుల్హన్ పథకం, విదేశీ విద్య ద్వారా మైనార్టీలను ఆదుకున్నాం. మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఇప్పటికే 12 లక్షల కోట్ల అప్పు ఉంది. రేపు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం. అందుకే ప్రజలంతా కూటమిని ఆశీర్వదించాల్సిందిగా కోరుతున్నామని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

గుంటూరు నగరంలో వైసిపికి భారీ షాక్! : గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరూ కలసిరావాలన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపునకు అనూహ్య స్పందన లభిస్తోంది. అధినేత పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు టిడిపిలో చేరుతున్నారు. తాజాగా వైసిపికి చెందిన ప్రముఖ బిసి నాయకుడు, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ మోహన్ 2వేలమంది అనుచరులతో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారందరికీ యువనేత నారా లోకేష్ పసువు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బీసీలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబునాయుడు బీసీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఉపకులాల వారీగా సాయం అందజేశారు. ఆదరణ పథకం కింద రూ.962 కోట్లతో నాణ్యమైన పనిముట్లు అందజేశాం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీలకు ప్రత్యేక హామీలు ఇచ్చాం. 50ఏళ్లు నిండిన బీసీ సోదరులకు పెన్షన్, పెళ్లికానుక ద్వారా రూ.లక్ష సాయం, ఉపకులాల వారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి నిధులు కేటాయిస్తాం. మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు సోదరుడైన మురళి టుబాకో బోర్డు వైస్ ఛైర్మన్ గా, టిటిడి సలహా మండలి సభ్యుడిగా, గుంటూరు జిల్లా ధార్మిక మండలి ఛైర్మన్ గా వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మాట్లాడుతూ... టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిని గెలిపించేందుకు అందరం కష్టపడి పనిచేస్తాం. వైసీపీకి, జగన్ కి బుద్ధి చెప్పాలంటే వారిని సింగిల్ డిజిట్ కే పరిమితం చేయాలి. అరాచకం సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. వారి కుట్రలను ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రతి ఒక్కరు సైనికుడిలా కూటమి విజయానికి కృషిచేస్తామని మురళి అన్నారు.

మురళి ఆధ్వర్యాన పార్టీలో చేరిన ప్రముఖులు : పార్టీలో చేరిన ప్రముఖుల్లో మురళీ సతీమణి తాడిశెట్టి అమల, మాజీ జడ్పీటిసి భూపతి శ్రీనివాసరావు, జయరామ్ నాయుడు, మల్లిబోయిన ఆవల్లి (52వ డివిజన్ కార్పొరేటర్), మాజీ కార్పొరేటర్లు అడపా కాశీవిశ్వనాథం, సంబరాల వాసు, వంజరవు రత్నకుమారి, రేఖా ఉమామహేశ్వరి, ఇంకొల్లు శంకర్ రావు, రెడ్డిపాలెం సర్పంచ్ బుజ్జి (రెడ్డిపాలెం), మాజీ సర్పంచ్ లు యర్రంశెట్టి వేణుగోపాల్, చింతా సుబ్బారావు, ఎలిమినేటి వెంకటేశ్వర్లు, మోడావత్ శ్రీను నాయక్, మాజీ ఎంపిటిసిలు మల్లెంపాటి శేషగిరిరావు, వేల్పూరి వెంకటస్వామి, వైసిపి రాష్ట్ర నాయకులు చంగలశెట్టి సత్యనారాయణ, చింతల దేవి, సుబ్బారావు (రెడ్డిపాలెం), బిసి నాయకులు, విన్నకోట శంకర్, విన్నకోట మధు, కొండబోయిన శ్రీనివాసరావు, ఎస్టీ నాయకుడు పరసా కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరక్టర్ తాళ్ల నాగరాజు, ప్రముఖ నాయకులు ఈదర సాయిప్రసాద్ చౌదరి, ఐలా శ్రీనివాసరావు (పాతగుంటూరు), మంగళగిరి చేనేత నాయకులు కానుగుల రవి, కావు నాయకుడు నామాల శశిధర్, ఆర్యవైశ్య ప్రముఖులు వెచ్చా కృష్ణమూర్తి, సగర నాయకులు రెడ్డి వీరస్వామి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టిడిపి ఇన్చార్జి కోవెలమూడి నాని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి, గుంటూరు తూర్పు టిడిపి అభ్యర్థి నజీర్ అహమ్మద్, ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, గుంటూరు పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, జోన్–3 మీడియా కో ఆర్డినేటర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలవబోతోంది

తుని, సూర్య బ్యూరో ప్రతినిధి : దుర్మార్గపు, రాక్షస పరిపాలనతో ప్రజలను పట్టి పీడిస్తోన్న వైసీపీని తుంగలో తొక్క బోతున్నాం.. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమిగా మనం గెలవబోతోన్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు స్పష్టం చేశారు. కాకినాడ కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో తునిలో శుక్రవారం జరిగిన తుని నియోజకవర్గం పార్టీ సర్వసభ్య ఆత్మీయ సమావేశంలో నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై వందలాది మంది కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. తుని నియోజకవర్గం శాసనసభ్యులు, మంత్రి దాడిశెట్టి రాజా నెం 1 క్రిమినల్ అని నాగబాబు ఆరోపించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగతంగా నోరు పారేసుకొని మాట్లాడడం, అసత్యపు ఆరోపణలు చేయడం, అనరాని మాటలు అనడం తప్ప నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆయన చేసినది ఏది లేదని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు చేసే దాడిశెట్టి రాజాను ఓడించాలని పిలుపునిచ్చారు. ముద్దులు పెట్టి మోసాలు చేసే వైసీపీ నాయకులు కావాలా, మధ్య తరగతి కుటుంబాల సమస్యలు తెలిసిన జనసేన పార్టీ కావాలా అని ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఇదని అన్నారు. కొత్తగా నిర్మించిన కర్మాగారాలు లేవు, ఉద్యోగ నియామకాలు లేవు, మధ్య తరగతి కుటుంబాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల మీదనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన ఘనులు వైసీపీ నాయకులు అని విమర్శించారు. వైసీపీ పాలనలో ఒక్క అవినీతి కూడా జరగలేదు అని జగన్ రెడ్డి అతి పెద్ద జోక్ చెప్పిన మరుసటి రోజే – రాష్ట్రంలో 8 లక్షల అవినీతి ఫిర్యాదులు నమోదు అయ్యాయనే రిపోర్టును జనసేన బయటపెట్టింది అన్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి నీరు పేద కుటుంబాల ప్రజలు మరణిస్తే, సాధారణ మరణాలు అని సాక్షాత్తు దేవాలయం లాంటి శాసనసభలో అబద్ధం చెప్పిన ఘనత జగన్ రెడ్డికి దక్కిందని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డికి సానుభూతితో ఓటు వేస్తే సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని చెప్పారు. ఈ సారి మాత్రం మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులుగా పవన్ కళ్యాణ్ ని, కాకినాడ లోక్ సభ సభ్యుడిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న కూటమి భాగస్వామ్య పార్టీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు తీసుకొచ్చి కాకినాడ జిల్లాను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.

### బాబాయిని చంపిన వాళ్లనే శిక్షించలేని

# నువ్వేం నాయకుడివి?

- జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న • ఐదేళ్లయినా నిందితులకు శిక్ష పడలేదు • అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? • వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఓ వైపు - వైఎస్ వివేకాను చంపిన వ్యక్తి మరో వైపు • తేల్చుకోవాల్సింది ప్రజలేనని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు

బద్వేల్: తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి హత్య చేసి ఐదేళ్లయినా నిందితులకు శిక్ష పడలేదంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా?అని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నిలదీశారు. వివేకా హత్య విషయంలో సీబీఐ వద్ద ఆధారాలు ఉన్నాయని.. ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసన్నారు. ఈ కేసులో నిందితులు మాత్రం దర్జాగా తిరుగుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం బద్వేల్‌లో నిర్వహించిన బస్సు యాత్రలో షర్మిల మాట్లాడారు. బాబాయిని చంపిన వారిని శిక్షించలేని నువ్వు నాయకుడివి ఎలా అవుతావు? అవినాశ్ రెడ్డిని ఎందుకు కాపాడుతున్నావ్? హత్య చేసిన వాళ్లకే మళ్లీ టికెట్ ఇచ్చారు. ఈ ఘోరాన్ని ఆపడానికే వైఎస్ఆర్ బిడ్డ ఎంపీగా నిలబడింది. ఇది న్యాయానికి, అధర్మానికి జరుగుతున్న పోరాటం. ఇందులో గెలుపు ఎవరిదో యావత్ ప్రపంచం చూస్తుంది. గెలిపిస్తే అందుబాటులో ఉంటా.. పిలిస్తే పలుకుతా. మీ సమస్యలను నేను భుజాన వేసుకుంటా. వైఎస్ఆర్ మాదిరి సేవ చేసే భాగ్యం నాకు కల్పించండి అని ప్రజలను కోరారు. వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారికే జగన్ మళ్లీ టిక్కెట్ ఇచ్చారని .. హత్యా రాజకీయాలు పోవాలంటే జగనన్నను ఓడంచాలని వైఎస్ షర్మిల పిలువునిచ్చరా.ు కడప జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని షర్మిల ప్రారంభించారు. కడప లోక్ సభ ఎన్నికల్లో ఓ వైపు రాజశేఖరరెడ్డి బిడ్డ.. మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాశ్ రెడ్డి ఉన్నారని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. హంతకులు చట్ట సభలకు వెళ్లకూడదనే తాను కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని చెప్పారు. ధర్మం కోసం ఒకవైపు తాను... డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి మరోవైపు ఉన్నారని ఎవరిని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారని విమర్శించారు. హంతకులను కాపాడేందుకే జగన్ సీఎం పదవిని వాడుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. హత్యా రాజకీయాలకు ముగింపు పలకాలంటే జగన్, అవినాశ్ ను ఓడించాలని అన్నారు.



కడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో ఆమె బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారని షర్మిల అన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని కొనియాడారు.

## చంద్రబాబు వల్లే ప్రాణాలతో ఉన్నా



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు ఇవాళ పాలకొల్లులో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ప్రజాగళం సభా వేదికపై రఘురామకు చంద్రబాబు టీడీపీ కండువా కప్పారు. రఘురామను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీలో చేరిన అనంతరం రఘురామ ప్రసంగించారు. టీడీపీ అభిమానులకు, జనసేన అభిమానులకు, బీజేపీ అభిమానులకు కృతజ్ఞతలు. గతంలో నా ప్రాణాలకు ముప్పు వాటిల్లినప్పుడు కాపాడింది చంద్రబాబే. ఆ రోజు రాత్రి ఆయన నిద్రపోకుండా, న్యాయవాదులతో మాట్లాడడమే కాకుండా, నా కుటుంబ సభ్యులందరికీ ధైర్యం చెప్పారు. తొందరపడొద్దమ్మా... ఏమీ కాదు, నేను ఉన్నాను అని నా భార్యకు, నా కుమార్తెకు, నా కొడుకుకు ధైర్యం చెప్పారు. ఉన్నాను, విన్నాను అని కొందరు సొల్లు కబుర్లు చెబుతారు... చంద్రబాబు అలాంటి వ్యక్తి కాదు. నిజంగా ఆయన నాకు ఉన్నారు, నిజంగా ఆయన నా ఆక్రోశం విన్నారు. నా బాధ విన్నారు కాబట్టే... ఆయన ఇవాళ చెప్పినట్టు నేను మీ ముందు బతికున్నా. అందుకే చంద్రబాబుకు నేనెంతో రుణపడి ఉన్నాను. కొన్ని కారణాల వల్ల నేను నాలుగేళ్లుగా నియోజకవర్గానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇవాళ చంద్రబాబు చొరవతో మళ్లీ మీ ముందుకు వచ్చాను. ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాను. అతి త్వరలోనే జూన్ 4న చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్రమోదీ ప్రభంజనం సృష్టించబోతున్నారు. ఈ త్రిమూర్తుల కలయిక ఉంటుందని నేను సంవత్సరంగా చెబుతూనే ఉన్నాను. ఇందులో మోదీ బ్రహ్మ అయితే, విష్ణుమూర్తి చంద్రబాబు, పవన్ కల్యాణ్ పరమశివుడు. మనమందరం సైనికులం... జై టీడీపీ, జై చంద్రబాబు, జై పవన్ కల్యాణ్, జై నరేంద్ర మోదీ అంటూ రఘురామ భావోద్వేగపూరితంగా ప్రసంగించారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు ఏ1



అమరావతి ... తెలుగుదేశం పార్టీ (టీడీపీ)అధినేత చంద్రబాబు నాయుడుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం (సీఐడీ) గురువారం ఛార్జిషీట్ దాఖలు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విజయవాడలోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కోర్టులో విచారణలో ఉంది. సిఐడి తన ఛార్జిషీట్‌లో చంద్రబాబు నాయుడును ఎ1 గా, ఆ తర్వాత అచ్చెన్నాయుడును ఎ2గా, గంటా సుబ్బారావును ఎ3గా, మాజీ ఐఎఎస్ అధికారి కె. లక్ష్మీనారాయణను ఎ4గా పేర్కొంది.చంద్రబాబు నాయుడుపై సిఐడి ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటి సారి కాదు.గతంలో ఫైబర్ నెట్, అసైన్డ్ భూములకు సంబంధించిన కేసుల్లో అభియోగాలు మోపారు.

## మేమంతా సిద్ధం బస్సు యాత్ర.. నేటి షెడ్యూల్



నెల్లూరు : మేమంతా సిద్ధం బస్సుయాత్ర 9వ రోజు శనివారం(ఏప్రిల్ 6) షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శుక్రవారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 9 గంటలకు చింతరెడ్డి పాలెం రాత్రి బస చేసిన ప్రాంతం దగ్గర నుంచి బయలుదేరుతారు. కొవ్వూరు క్రాస్, సున్నబట్టి, తిప్ప, గౌరవరం మీదగా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దకు చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. అనంతరం కావలి క్రాస్ మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకుని సాయంత్రం 3 గంటలకి బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం ఏలూరుపాడు, ఉలవపాడు క్రాస్ , సింగరాయకొండ క్రాస్, ఓగురు, కందుకూరు, పొన్నలూరు,వెంకుపాలెం మీదుగా జువ్విగుంట క్రాస్ వద్ద రాత్రి బసకు చేరుకుంటారు.

## మాజీ న్యూస్ రీడర్ 'శాంతి స్వరూప్' మృతి..!



హైదరాబాద్ ... ప్రముఖ తెలుగు న్యూస్ రీడర్ ,యాంకర్ శాంతి స్వరూప్ మృతి చెందారు. ఇటీవల గుండెపోటుకు గురైన అయన హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దూరదర్శన్ లో వార్తలు చదివిన తొలి న్యూస్ రీడర్ గా అయన ప్రసిద్ధి చెందారు. ప్రస్తుత న్యూస్ రీడర్లలో అయన చాల మందికి గురువుగా ఉన్నారు. కాగా 2011లో అయన పదవి విరమణ చేశారు. ఇక, 1977 అక్టోబర్ 23న అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి దూరదర్శన్ కార్యక్రమాలను మొదలుపెట్టారు. అందులో మొట్టమొదటిగా తెలుగు న్యూస్ రీడర్ గా శాంతి స్వరూప్ పనిచేశారు.

### చంద్రబాబు ఎన్ని అన్యాయాలు చేసినా

## పవన్ కల్యాణ్‌కు ఆయనే దేవుడు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వాలంటీర్లు, పెన్షన్ల అంశంపై ఏపీ ఎఫ్ డీసీ ఛైర్మన్, సినీ నటుడు పోసాని కృష్ణమురళి స్పందించారు. రాష్ట్రంలో వాలంటీర్లపై ఆంక్షలకు చంద్రబాబే కారణమని ఆరోపించారు. వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేలా నిమ్మగడ్డ రమేశ్ ను పురికొల్పింది చంద్రబాబేనని అన్నారు. వాలంటీర్ల సేవలు చూసి చంద్రబాబు ఓర్వలేకపోయారని, అందుకే ఇంటి వద్దనే పెన్షన్లు ఇవ్వకుండా అడుకున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పీఠం కోసం సొంత మామకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు. రాజకీయ భవిష్యత్ కోసం నాడు రంగాను పొట్టనబెట్టుకున్నారు, ఇప్పుడు రాజకీయాల కోసం పవన్ కల్యాణ్ ను లొంగదీసుకున్నారు. పవన్ ను పక్కనబెట్టుకుని కాపులను లొంగదీయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. చంద్రబాబు గతంలో కాపులను రౌడీలు అనలేదా? చంద్రబాబు ఎన్ని అన్యాయాలు చేసినా పవన్ కల్యాణ్ కు మాత్రం ఆయన దేవుడు అంటూ పోసాని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఏనాడైనా సొంతంగా ఒక పార్టీ పెట్టాడా? కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు... తన రాజకీయ భవిష్యత్తు కోసం ఏమైనా చేస్తారు అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు.

### ఘనంగా సుర్ సింగర్ సంసద్

## అవార్డుల ప్రదానం




ముంబై: సూరి సింగర్ సంసద్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. విలే పార్లే వెస్ట్ ముంబైలో మహారాష్ట్ర కల్చరల్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్వహించబడిన ప్రభుత్వ కార్యక్రమం ఆల్ ఇండియా సుర్ సింగర్ సంసద్ డాన్స్ మరియు సంగీత ఉత్సవాలు మార్చ్ 27 నుండి మార్చ్ 31 వరకు 5 రోజులు చాలా ఘనంగా నిర్వహించారు.

**సుర్ సింగర్ సంసద్ అవార్డులు**

ఆంధ్ర ప్రదేశ్, కేరళ, బెంగుళూరు, ఢిల్లీ, ఒరిస్సా, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, మణిపూర్ నుండి హాజరైన కళాకారులకు డాక్టర్ రాధా మోహన్ (కల్చరల్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ ది ముంబై ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా) చేతుల మీదుగా సుర్ సింగర్ సంసద్ అవార్డులు కళాకారులకు అందజేశారు.

# సిబిఐకి గ్రీన్ సిగ్నల్

## తీహార్ జైలులో కవితను ప్రశ్నించేందుకు అనుమతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు సీబీఐకు అనుమతి లభించింది. తీహార్ జైలులో కవితను ప్రశ్నించేందుకు రౌస్ అవెన్యూ కోర్టును సీబీఐ సంప్రదించింది. ఈ మేరకు కోర్టు ఆమెను ప్రశ్నించేందుకు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. ప్రశ్నించటానికి ఒక రోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కవితను ప్రశ్నించే సమయంలో మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు విధించింది. ప్రశ్నించే సమయంలో ల్యాప్టాప్, ఇతర స్టేషనరీకి తీసుకువచ్చేందుకు సీబీఐకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అలాగే విచారణలో ఉన్న నిబంధనలు పాటించాలని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి గత డిసెంబర్ నెలలో హైదరాబాద్లోని కవిత నివాసంలోనే సీబీఐ అధికారులు ఆమెను మూడు రోజులపాటు విచారించిన విషయం తెలిసిందే. అయితే, అవసరమైన మరింత సమాచారం కోసం ఆమెను మరోసారి విచారించాలని సీబీఐ భావించింది. ఈ క్రమంలోనే కోర్టు అనుమతి రావడంతో వచ్చే వారమే సీబీఐ అధికారులు కవితను ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో తాము నమోదు చేసిన వాంగ్మూలం, అప్రూవర్గా మారినవాళ్లు, ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా కవితను ప్రశ్నించేందుకు సీబీఐ సిద్ధమవుతున్నట్లు సమాచారం. కవితను ప్రశ్నించిన కొంత సమాచారం రాబట్టిన తర్వాత సీబీఐ ఈ కేసులో మరో ఛార్జ్‌షీటు దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ లిక్కర్ కేసులో పెద్ద మొత్తంలో ముడుపులు చేతులు మారాయని, లిక్కర్ పాలసీ విధానం రూపొందించి ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలపై కేంద్ర హోంశాఖ ఆదేశాలతో సీబీఐ మొదట కేసు నమోదు చేసింది. అయితే, ఈ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారు. పదిరోజులపాటు కస్టడీకి తీసుకుని ప్రశ్నించారు. విచారణ ముగియడంతో ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు.

# జనజాతర ప్రతిష్ఠాత్మక

- తుక్కుగూడ సెంటిమెంట్ కలిసొచ్చేనా
- కాంగ్రెస్ మేనిఫెస్టో సభకు సర్వం సిద్ధం
- అంతా తానై వ్యవహరించిన టిపిసిసి అధ్యక్షుడు , సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంచలన హామీలు
- అధికారంలోకి వస్తే ఎన్డీయేకి చుక్కలే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధమైంది. రాజు ప్రాంగణం పేరిట సంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ వద్ద జాతీయస్థాయిలో ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతా తానై వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి సభ కావడంతో అదే స్థాయిలో ఏర్పాట్లు కూడా దాదావు అయ్యాయి. స్వయంగా ముఖ్యమంత్రి చివరి రెండు రోజుల్లో అక్కడే తిష్ట వేసి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా దిశా నిర్దేశం చేశారు. వాస్తవానికి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నాకు కూడా లోనే ఆరు గ్యారంటీలను ప్రకటించడం జరిగింది. అదే సెంటిమెంట్ తో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ గా మళ్లీ తుక్కుగూడ నే ఎంపిక చేసుకోవడం విశేషం. సొంత రాష్ట్రంలో జాతీయస్థాయి మేనిఫెస్టో సభ జరుగుతుండడంతో ముఖ్య మంత్రి అదే స్థాయిలో రేవంత్ రెడ్డి ఏర్పాట్లను కూడా విస్తృత స్థాయి ప్రాతిపదికన చేశారు. ఇదిలా ఉండగా పార్లమెంటులో చర్చ లేకుండా ఎన్డీయే సర్కార్ ఆమోదించిన ప్రజా వ్యతిరేక చట్టాలన్నింటినీ సమీక్షిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇందులో కార్మిక, రైతు, క్రిమినల్ లా, పర్యావరణం, అడవుల, డిజిటల్ డేటా భద్రత వంటి చట్టాలున్నాయి. ఎలక్టోరల్ బాండ్స్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ కీలక హామీ ఇచ్చింది. అలాగే పీఎం కేర్స్ స్కాం, కీలక రక్షణ ఒప్పందాల్లో అవినీతిపై విచారణకు హామీ ఇచ్చింది. అలాగే మీడియాలో గుత్తాధిపత్యం నివారణకు చట్టం చేస్తామని కూడా హామీ ఇచ్చింది. సుప్రీంకోర్టును రాజ్యాంగ న్యాయస్థానం, అప్పీలు కోర్టులుగా విభజిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రాజ్యాంగం యొక్క వివరణకు సంబంధించిన కేసులను ఏడుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ న్యాయస్థానం విచారించి నిర్ణయం తీసుకుంటుంది. అలాగే చట్టపరమైన ప్రాముఖ్యత లేదా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతర కేసుల్ని అప్పీల్ కోర్టు పరిష్కరిస్తుంది. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఎక్కువ మంది మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ న్యాయమూర్తుల్ని నియమిస్తామని హామీ ఇచ్చింది. అలాగే ఉన్నత న్యాయమూర్తుల దుష్ప్రవర్తనపై ఫిర్యాదులు స్వీకరించి విచారించేందుకు రిటైర్డ్ న్యాయమూర్తులతో కూడిన కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. సైన్యంలో తాత్కాలిక నియామకాల కోసం ప్రారంభించిన అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయనుంది. సాయుధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ మరియు కోస్ట్ గార్డ్) పూర్తి బలాన్ని సాధించడానికి సాధారణ రిక్రూట్మెంట్లు తిరిగి ప్రారంభిస్తుంది. అలాగే పట్టణ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దేశ పునర్నిర్మాణంలో పట్టణ పేదలకు పని హామీ, పట్టణ మౌలిక సదుపాయాల పునరుద్ధరణే దీని లక్ష్యం. దీని ద్వారా తక్కువ విద్య, తక్కువ నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపింది. నీటి వనరుల పునరుద్ధరణ, వేస్ట్‌ల్యాండ్ పునరుత్పత్తి కార్యక్రమం గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల ద్వారా అమలు చేస్తామని హామీ ఇచ్చింది. జీఎస్టీ చట్టాల స్థానంలో ప్రత్యామ్నాయ చట్టాలను తెస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలను పరిశీలించి తక్కువ స్లాబ్ రేటుతో వీటిని అమలు చేస్తామని తెలిపింది. పేదలపై భారం లేకుండా, వ్యవసాయ ఇన్పుట్లపై పన్ను లేకుండా ఇది ఉంటుందని తెలిపింది. అలాగే చిన్న జీఎస్టీ చెల్లింపుదారులు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి తెస్తామని తెలిపింది. జీఎస్టీ రాబడిలో కొంత భాగం పంచాయతీలు, మునిసిపాలిటీలకు ఇస్తామని తెలిపింది. ఆదాయపన్నును కూడా సంస్కరించి దీర్ఘకాలంలో పన్నుచెల్లింపుదారులు తమ ఆర్థిక ప్రణాళికలు రూపొందించుకునేలా మారుస్తామని హామీ ఇచ్చింది. మహాలక్ష్మి పథకం ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనిలో ప్రతి పేద భారతీయ కుటుంబానికి ఎలాంటి షరతుల్లేకుండా సంవత్సరానికి 1 లక్ష అందిస్తామని తెలిపింది. 2025 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని హామీ ఇచ్చింది. న్యాయమూర్తులు, ప్రభుత్వ కార్యదర్శులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, న్యాయ అధికారుల వంటి ఉన్నత పదవులు, లిస్టెడ్ కంపెనీల బోర్డులలో డైరెక్టర్లుగా మహిళలను ఎక్కువగా నియమిస్తామని తెలిపింది. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్లను సమూలంగా మారుస్తామని హామీ ఇచ్చింది. ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న వేతనాలను రూ.400కి పెంచుతామని కాంగ్రెస్ మరో హామీ ఇచ్చింది. కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న దాదావు 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపింది.

## 70 ఎకరలాలో సభ ప్రాంగణం
# 550 ఎకరాల్లో పార్కింగ్

- తుక్కుగూడ జన జాతరలో ప్రత్యేకతలు ఎన్నో
- పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీలు
- రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రజల కోసం.. రాహుల్ గాంధీ భారత్ జోడీ యాత్ర జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ తెలిపారు. భారత్ న్యాయ్ యాత్రలు చేశారని, న్యాయం కోసం ప్రజలు పోరాటం చేస్తున్నారు అన్నారు. శుక్రవారం తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అందుకే 46 పేజీలతో న్యాయ్ పాత్రు రూపొందించామని, సేవ్ ఇండియా, సేవ్ డెమొక్రసీ కోసం కాంగ్రెస్ తో కలిసి మరికొన్ని పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయన్నారు మోడీ సర్కార్ పై పోరాటం చేస్తున్నాయని ఇండియా కూటమి విజయం సాధిస్తుంన్నారు. శనివారం సాయంత్రం తుక్కుగుడా రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఉంటుందని ఆమె వివరించారు.

**జన జాతర పేరుతో సభ ఏర్పాట్లు చేసిన టీపీసీసీ– భారీ ఏర్పాట్లు,**

జాతీయ మేనిఫెస్టో ను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విడుదల చేయనున్నారు. 10 లక్షల మంది జన సమీకరణకు కాంగ్రెస్ ప్రణాళిక రూపొందించింది. 70 ఎకరలాలో సభ ప్రాంగణం,550 ఎకరాల్లో పార్కింగ్ ఉంటుంది. తెలంగాణ నలు మూలాలనుంచి సభకు జనం రానున్నారు. సెప్టెంబర్ 17న అసెంబ్లీ ఎన్నికల ముందు ఇదే ప్రాంగణంలో సభ నిర్వహించి ఆరు గ్యారంటీలు సోనియా గాంధీ విడుదల చేశారు. ఈ సారి ఏఐసీసీ పాంచ్ న్యాయ్ పచ్చిస్ గ్యారంటీ పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్న కాంగ్రెస్. మహిళల భాగస్వామ్యం అధికంగా ఉండేలా ప్రణాళిక రూపొందించారు. వేసవికాలం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.పార్లమెంట్ ఇంచార్జ్ లు, అసెంబ్లీ సమన్వయ కర్తలతో పక్కాగా పకడ్బందీగా ప్రణాళిక కాంగ్రెస్ కాంగ్రెస్ చేసింది. వంద రోజుల పాలన విజయాలు, రాబోయే కాంగ్రెస్ జాతీయ స్థాయిలో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు కాంగ్రెస్ వివరించనున్నది. తుక్కుగుడా సభ తో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శ్రీకారం చుట్టనున్నది.

# 10వేల మందితో మేడిగడ్డ ముట్టడి

- ముహూర్తం ఫిక్స్
- రైతులకు కేసీఆర్ పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో నీటి ఎద్దడి చోటు చేసుకోగా పంటలు ఎండిపోతున్న పరిస్థితులపై బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ దృష్టిసారించి శుక్రవారం పొలం బాట పట్టారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్దుంపూర్లో ఎండిపోయిన పంటలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు కేసీఆర్ ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. గత సంవత్సరం నీరు సమృద్ధిగా ఉండేదని ,కానీ ఇప్పుడు పొలమంతా ఎండి పోయిందని రైతులు వాపోయారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులంతా బతుకుతారని చెప్పారు. మొన్నటిదాకా నీరు ఇచ్చారని, ఇప్పుడు నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు.

రైతులకు ధైర్యం చెప్పిన కేసీఆర్ అన్నదాతలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, ప్రభుత్వంపై పోరాటం చేసి ఒత్తిడి తెచ్చి న్యాయం జరిగేలా చూస్తామని కేసీఆర్ వారికి హామీ ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని, పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు కేసీఆర్. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన మాజీ సీఎం కేసీఆర్ ఎండిన పంటలను పరిశీలించి రైతుల గోడును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల తర్వాత మేడిగడ్డ ముట్టడి తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత పదివేల మంది రైతులతో మేడిగడ్డ ను ముట్టడిస్తామని కేసీఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు. పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆవుతారో చూద్దామని, పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అనంతరం శభాష్ పల్లి వద్ద మానేరు జలాశయాన్ని కేసీఆర్ పరిశీలించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతుల పరిస్థితి తెలుసుకున్న కేసీఆర్ కెసిఆర్ తో పాటు ముగ్దుంపూర్ లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని బోయినపల్లి వద్ద రైతులతో కూడా మాట్లాడి వారి సమస్యలను కేసీఆర్ తెలుసుకున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సాగిన పొలం బాటలో ఆయన నీటి ఎద్దడి కారణంగా ఎండిపోయిన రైతుల పరిశీలించడంతో పాటు, రైతుల సమస్యలను వారి ద్వారానే తెలుసుకున్నారు.

# భానుడు భగభగ

- హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా తీవ్రమైన వడగాలులు
- అప్రమత్తంగా ఉండాలంటూ ఐఎండి సూచనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటలకే సూర్యుడి భగభగలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బయట తిరగాలంటేనే జనం బయపడిపోతున్నారు. తాజాగా, వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు వడగాలుల హెచ్చరిక జారీ చేసింది. శుక్ర, శనివారాల్లో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. హైదరాబాద్లోనూ తీవ్రమైన వడగాల్పులు ఉంటాయని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 42-43ఓ దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 సమయంలో ప్రజలు బయటకు రావద్దని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వడగాల్పుల తీవ్రత ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

ఏప్రిల్ 7 తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. మార్చి నెల నుంచే తెలంగాణలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక, ఏప్రిల్ మొదటి వారంలోనూ తెలంగాణలోని చాలా జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం గమనార్హం. బయట తిరిగేవారు టోపీలు, చేతిరుమాళ్లు తలలకు చుట్టుకుని కనిపిస్తున్నారు. జ్యూస్, కూల్ డ్రింక్స్ అమ్మకాలు భారీగా పెరిగాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ఈ విధంగా ఉంటే.. ముందు ముందు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా, 2016 తర్వాత ఈ ఏడాది అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్ర వూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు అధికంగా ఉంటున్నాయని చెప్పారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వేడి తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపారు. వృద్ధులు, పిల్లలు ఈ సమయంలో బయటకు రావొద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వేల కోట్ల జాగిర్దార్
# భూములు హాంఫట్

- మృతిచెందిన జాగిర్దార్‌ను కాగితాల్లో మళ్ళీ పుట్టించిన డూప్లికేట్ గాళ్ళు
- బాచుపల్లిలో 150 ఎకరాలు కొల్లగొట్టిన డూప్లికేట్ ముఠా
- జాగిర్దార్ భూముల్లో వెలిసిన వెలుస్తున్న ఆకాశహర్మ్యాలు
- సీసీఎల్ఏ ఉన్నతాధికారి, నిర్మాణ కంపెనీల ప్రధాన పాత్ర




**అవినీతిలో మునిగిన అధికారుల అండతో జాగిర్దారు భూములయితేనేమిటి ఇంకే భూములైతే తమకేంటి వేలాది కోట్ల భూములను కొల్లగొట్టడమే తమ జాగిర్దారులా అక్రమార్జన పరులు తెగబడ్డారు. ఒకటి కాదు రెండు కాదు దాదావు 150 ఎకరాల జగిర్దార్ల భూములను కొల్లగొట్టిన ఓ ముఠా ఏకంగా 2 వేల కోట్లను కొల్లగొటింది. మృతిచెందిన జాగిర్దార్ ప్లేస్ లో ఓ డూప్లికేట్ జాగిర్దార్ ను కాగితాల్లో వుట్టించిన కేటుగాళ్ళు తద్వారా రెవెన్యూ రికార్డుల్లో డూప్లికేట్ జాగిర్దార్‌ను ఎక్కించి ఆ పై పట్టాలు, పాస్ బుక్ లు, నాలా కన్వర్షన్ , రిజిస్ట్రేషన్లు చేసేసి బడా నిర్మాణ కంపెనీలకు సదరు భూములను విక్రయించి వేల కోట్లను దోచేశారు..**

**ఈ మొత్తం కుట్రపై సిఎం రేవంత్ రెడ్డి విచారణ జరిపించి కుట్రలో భాగస్వాములైన అధికారులు, నిర్మాణ కంపెనలపై చర్యలు చేపట్టి అక్రమార్కులను కటకటాల్లోకి పంపాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అక్రమ సంపాదన కోసం అధికారులతో మీలాఖతై వేలాది కోట్ల భూములను కొల్లగొడుతున్నారు. వారి అక్రమార్జన కోసం లేని మనిషిని మనిషిని కాగితాల్లో సృష్టించి వేలాది కోట్ల రూపాయల భూములను కొల్లగొడుతున్నారు. జాగిర్దారుల భూములను కొల్లగొట్టిన ఘనులు గత ప్రభుత్వ ఆహాయంలో ఈ భూములకు సంబంధించి మూడు వువ్వులు ఆరు కాయలుగా కొనసాగిన అక్రమార్చనపర్వం యదేచ్చగా కొనసాగింది. ఈ అక్రమాలపై వివరాల్లోకి వెళితే... మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచూపల్లి లో సయ్యద్ జుల్ఫికర్ అలీ తండ్రి సిరాజ్ యార్ జంగ్, తల్లి ఖుర్శిదా భేగం పేరిట తండ్రి వారసత్వంగా సర్వే నెంబర్లు 50,51,52,53,54,56, 132, 133,135,136,137, 138,140,141,142,332, 333,334,335, 336,337,478,488,490,491 పేరిట దాదావు 799 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చింది..అయితే 1966 తర్వాత అతను విదేశాలకు వెళ్ళాడు.. అయితే అంతకు ముందు అంటే తెలంగాణ లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారికంగా వెలువడక ముందు కొంత భూమిని 1962 లో సాదా బైనమా ద్వారా..,1966లో రిజిస్ట్రేషన్ ద్వారా మార్చి-15-1966 లో 150/1966 ఒక డాక్యుమెంట్ ఆ తర్వాత మార్చి 25న 1966లో 164/1966 వేములపల్లి కృష్ణమూర్తి, 165/1966 కోడూరి వెంకట రామయ్య, 166/1966 నిమ్మగడ్డ రామనాథం పేరిట 316 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేశాడు.. ఇదిలా ఉండగా జుల్ఫికర్ అలీ పేరు మీద మొత్తం భూమి 779 ఎకరాల్లో సీలింగ్ డిక్లరేషన్,విక్రయించిన మొత్తం భూమి 634 ఎకరాలు జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ మిగులు భూమి మొత్తం( అన్ సోల్డ్ ప్రాపర్టీ ) 145 ఎకరాలు ఉండాలి.. బాచూపల్లిలో ప్రస్తుతం ఎకరం భూమి బహిరంగ మార్కెట్లో సుమారు 14కోట్ల వరకు పలుకుతుంది. అంటే జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ మిగులు భూముల విలువ సుమారు 2000 కోట్ల పైమాటే అన్నమాట.

**జాగిర్ధార్ భూముల మాయం పై అనుమనించాల్సిన ఎన్నో అంశాలు**

1) ఒరిజినల్ జాగిర్ధార్ సయ్యద్ జుల్ఫికర్ అలీ తండ్రి సిరాజ్ యార్ జంగ్, తల్లి ఖుర్శిదా భేగం

2) డూప్లికేట్ జాగిర్ధార్ జుల్ఫికర్ తండ్రి నవాబ్ జంధర్ అలీ ఖాన్ తల్లి పేరు ఏ రికార్డుల్లో నమోదు కాలేదు 3) ఒరిజినల్ జుల్ఫికర్ అలీ భూములు సర్వే నెంబర్లు 50,51,52,53,54,56, 132, 133,135, 136,137, 138,140, 141,142,332, 333,334,335,336,337, 478,488,490,491 పేరిట ఉన్న 779 ఎకరాలకు సంబందించిన ఖాతా నెంబర్ 61 4) డూప్లికేట్ జుల్ఫికర్ బాచూపల్లి జాగిర్ధార్ భూములు తన వని క్లెయిమ్ చేసుకుంటున్న ఖాతా నెంబర్ 41 కాగా రెవెన్యూ రికార్డుల్లో ఎక్కడా నమోదు కాలేదు. సీసీఎల్ఏ సంబంధిత ఖాతా నెంబర్ కనిపించదు. డూప్లికేట్ జుల్ఫికర్ అలీ ఖాతా నెంబర్ ను జిరాక్స్ పేపర్ల మీద సృష్టించి ఇదే ఒరిజినల్ ఖాతా నెంబర్ అంటూ నమ్మిస్తున్నా సీసీఎల్ ఏ కానీ రెవెన్యూ అధికారులు కానీ ఇప్పటి వరకు ఈ మోసాన్ని పసిగట్టలేకపోయారు. 5) ఒరిజినల్ జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ వారసుడు సయ్యద్ షేరియర్ అలీ తమకు వచ్చిన వారసత్వ భూముల విషయమై ల్యాండ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు దాఖలు చేశారు.. ఇప్పటికి ఈ కేసు పెండింగ్ లోనే ఉండగా నకిలీ జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ డూప్లికేట్ ముఠా, సీసీఎల్ఏల్ ఉన్నతాధికారి సహాయంతో జాగిర్ధార్ భూములను కొల్లగొడుతున్నారు.

**డూప్లికేట్ జుల్ఫికర్ అలీని వుటయించిన కేటుగాళ్ళు**

మేడ్చల్ జిల్లా పరిధి బాచుపల్లికి చెందిన అసలైన జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ విదేశాల్లో ఉంటూ మృతి చెందిన విషయం ధృవీకరించుకున్న డూప్లి' కేటుగాళ్ళు' అసలైన జుల్ఫికర్ అలీని కాగితాల్లో మళ్ళీ వుట్టించారు. పాతబస్తీ, జహీరాబాద్, బోధన్ కు చెందిన ముఠా పాత బస్తీకి చెందిన ఓ వ్యక్తిని జుల్ఫికర్ అలీగా వుట్టించి అతని పేరిట అక్రమంగా ధ్రువీకరణ పత్రాలు( ఓటర్ ఐడి, ఆధార్, పాన్ కార్డులు) సృష్టించారు.. ఒరిజినల్ జుల్ఫికర్ అలీ వయస్సు 1966 నాటికే 42 ఉన్నట్లు అతను రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్ ద్వారా తెలుస్తుండగా, డూప్లికేట్ జుల్ఫికర్ అలీ 1937 లో జన్మించినట్లు ఆధార్ కార్డు సృష్టించగా 1966 నాటికి డూప్లికేట్ జుల్ఫికర్ అలీ వయస్సు 31గా ఉంది. డూప్లికేట్ కేటుగాళ్ళు జుల్ఫికర్ అలీని కాగితాల్లో వుట్టించిన వారు తాము చేసిన తప్పిదాలతోనే దొరికిపోయారు.

**సీసీఎల్ఏ ఉన్నతాధికారి, బడా బిల్డర్ల కుట్రలతోనే**

సుమారు 150 ఎకరాల భూమిని కొల్లగొట్టి 2000 వేల కోట్ల భూమి దోచే కుట్రలో సీసీఎల్ఏ లో ఓ ఉన్నతాధికారి, బడా బిల్డర్లు కుట్ర చేసి సర్వే నెంబర్లు 50,51,52,53,54,56, 132, 133,135,136,137, 138,140,141,142,332, 333,334,335,336,337, 478,488, 490, 491 లోని మిగులు భూములను కొల్లగొట్టెస్తున్నారు.. చుట్టారు.. బాచుపల్లి లో రియల్ భూమ్ ఆకాశాన్నంతడంతో అక్రమాలు చేసే రియల్ ఎస్టేట్ సంస్థలు ఇక్కడికి వచ్చి వాలి పోయి జాగిర్ధార్ భూములను కొల్లగొట్టే కుట్రలకు తెరలేపారు. జాగిర్ధార్ మిగులు భూములను ఎలాగైనా వశం చేసుకోవాలని డూప్లికేట్ జుల్ఫికర్ అలీ ని రంగంలోకి దించి వారి పేరిట భూములను పట్టాలు చేయించుకుని ఆ తర్వాత నాలా కన్వర్షన్ చేసేసుకుని ఏకంగా భవన నిర్మాణ అనుమతుల కోసం హెచ్ ఎండిఏకు దరఖాస్తులు పెట్టుకుని అక్కడ కూడా చక్రం తిప్పి దొడ్డిదారిన నిర్మాణ అనుమతులు తెచ్చుకుని పేక మెడల్లా నిర్మాణాలు చేపడుతున్నాయి.

**కొనుగోళ్లు చేసిన వారిపై కుట్రలు**

విదేశాలకు వెళ్తూ వెళ్తూ అసలైన జాగిర్ధార్ జుల్ఫికర్ అలీ ( తండ్రి సిరాజ్ యార్ జంగ్, తల్లి ఖుర్శిదా భేగం) కొంత మందికి తనకు వారసత్వంగా వచ్చిన భూమిని పలు సర్వే నెంబర్ల నుండి 1966లోనే పట్టా చేశారు.. మరి కొందరికి 1962 లో సాదా బైనామా చేశారు.. అయితే బాచూపల్లి లోని విలువైన జాగిర్ధార్ భూములపై కన్నేసిన సీసీఎల్ ఏ లోని ఓ ఉన్నతాధికారి కుట్రలు, అక్రమాలతో అసలైన జాగిర్ధార్ వద్ద నుండి కొనుగోళ్లు చేసిన వారిని కొన్ని నిర్మాణ సంస్థల తరుపున బెదిరించడం, పోలీసు యంత్రాంగానికి అమ్యామ్యాలను ఆశ చూపి కొనుగోలుదారులపై కేసులను పెట్టించడం చేసి విలువైన భూములను కొల్లగొట్టేశారు, ఇంకా కొల్లగొడుతూనే ఉన్నారు..మాట వినని వారి భూములను( ఆయా సర్వే నెంబర్లను) బ్లాక్ లిస్టులో( ట్రాన్సక్షన్స్ కాకుండా), 22ఏ రిజిస్ట్రేషన్లు కాకుండా కుట్రలు పన్నినట్లు భాదితులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఆయా సర్వే నెంబర్ల భూములు బ్లాక్ లిస్టు లో పెట్టాలంటే కోర్టు డైరెక్షనో లేక ప్రభుత్వ గైడ్ లైన్స్ ఉండాలి.. కానీ ఇక్కడ ఎలాంటి ఫిర్యాదులు కానీ కోర్టు కేసులు కానీ ఏమీ లేకుండానే జాగిర్ధార్ కు చెందిన కొన్ని సర్వే నెంబర్లను బ్లాక్ లిస్టు లో పెట్టారు. జాగిర్ధార్ భూముల ఆక్రమణ పై సిఎం రేవంత్ రెడ్డి నజర్ పెట్టి న్యాయ బద్దంగా కొనుగొల్లు చేసిన వారికి న్యాయం చేయడంతో పాటు విలువైన జాగిర్ధార్ భూములను కొల్లగొడుతున్న ముఠా పై విచారణ చేసి అక్రమార్కులను కటకటాల పాలు చేయడంతో పాటు అక్రమార్జన పరులకు సహకరించిన రెవెన్యూశాఖ లోని ఆ ఉన్నతాధికారిపై విచారం జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తెలంగాణ భవన్‌లో జగ్జీవన్ రామ్‌కు నివాళులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దళితులను ఆకాశం అంత ఎత్తుకు ఎత్తితే కాంగ్రెస్ ప్రభుత్వం అవమానాలకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల విచ్చిన్నానికి కృషి చేస్తుందన్నారు. ఇందుకు నిదర్శనం నేడు కాంగ్రెస్ ప్రభుత్వంల సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిని నియమించకపోవడం అని ఎద్దేవా చేశారు. బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా పత్రికా ప్రకటనలు కూడా వేయకుండా ఎస్సీ వర్గాలను విస్మరించింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. సబ్ ప్లాన్ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వేరే శాఖలకు మళ్ళిస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని ఈ శాఖలకు కొనసాగించిందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదావుగా లక్ష కోట్లు ఖర్చు చేసి దళితుల అభ్యున్నతికి కృషి చేసిందని, బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖలోని సెక్యూరిటీ, డైట్ మరియు సానిటైజేషన్ కాంట్రాక్ట్ టెండర్లలో ఎస్సీ లకు 16 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. జీవో 59 ద్వారా కాంటాక్ట్ టెండర్లలో సం ఎస్సీ , ఎస్టీలకు లకు ఈ ఎడి లో కోటి రూపాయల వరకు మినహాయింవు కల్పించింది బి.ఆర్.ఎస్ పార్టీ ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా విద్యార్థులకు ప్రతి సంవత్సరం 10 లక్షల స్కాలర్ షిప్ ఇచ్చేదని, దళితబంధు పదకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించిందన్నారు. కాంగ్రెస్ దళితబంధు 12 లక్షలు ఇస్తామని ప్రకటించి, ఇప్పటి వరకు దాని ఊసే లేదన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని నిలిపివేసిందనీ,ఇప్పటి వరకూ ఈ పథకంపై స్పష్టత లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రకటించి దళితులకు మరియు అన్ని వర్గాలకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేయాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మరియు సీనియర్ నేత మన్నే గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సముద్రమార్గం వాణిజ్యానికి కీలకం

మన దేశం బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడే 5 ఏప్రిల్ 1919న వాల్‌చంద్ హీరాచంద్ సింధియా నేతృత్వంలోని సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ తయారుచేసిన యస్ యస్ లాయల్టీ అనే ఓడ సముద్రం గుండా ముంబై నుండి లండన్‌కు ప్రయాణించింది. ఇది సముద్ర కార్యకలాపాలలో విదేశీ ఆధిపత్యం నుండి బయటపడేలా చేసింది. భారతదేశ ఆధునిక సముద్ర చరిత్రకు నాంది పలికే తొలి సముద్రయానాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని 1964 నుండి జరుపుకుంటున్నాం.

భారతదేశం సుమారు 7516.60 కి.మీ కంటే ఎక్కువ పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉంది. మన దేశంలో 12 పెద్ద 200 కంటే ఎక్కువ చిన్న ఓడరేవులు ఉన్నాయి. దేశంలోని ఓడరేవుల రంగం బాహ్య వాణిజ్యంలో అధిక వృద్ధిని కలిగి ఉంది. దేశీయ జలమార్గాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవి. పర్యావరణపరంగా నిలకడగా సరుకు రవాణా చేసే మార్గం. దేశ దిగుమతులు ఎగుమతులలోను దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా సముద్రం మీద ఆధారపడి ఉంది. ప్రపంచ బ్యాంక్ యొక్క లాజిస్టిక్స్ పనితీరు సూచిక నివేదిక 2023 ప్రకారం భారతదేశం 139 దేశాలలో 38వ స్థానంలో ఉంది. మన దేశం వాణిజ్య విలువలో 70 శాతానికి పైగా, వాణిజ్య పరిమాణంలో దాదాపు 95 శాతం సముద్రం ద్వారా సాగుతుంది. పట్టణ రవాణాకు ప్రత్యామ్నాయ మార్గంగా జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రాంతాల రద్దీని తగ్గించ వచ్చు. దేశ ఇంధన అవసరాలను గల్ఫ్ ప్రాంతం నుండి సముద్రయానం ద్వారాదిగుమతి చేసుకుంటున్నాం. భారత నౌకాశ్రయాలు షిప్పింగ్ పరిశ్రమ దేశ వాణిజ్యంలో వృద్ధిని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలోని 12 ప్రధాన నౌకాశ్రయాలలో కార్గో నిర్వహణ సామర్థ్యం 2015లో 871 మిలియన్ మెట్రిక్ టన్నుల (మి.మె.ట) నుండి 2023 నాటికి 1617 మి.మె.ట కి పెరిగింది. ఏప్రిల్-అక్టోబర్ 2023 నుండి భారతదేశంలోని అన్ని కీలకమైన ఓడరేవులు 463.98 మిలియన్ టన్నుల కార్గో ట్రాఫిక్‌ను నిర్వహించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో సరుకుల ఎగుమతులు 447.46 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకున్నాయి. 2030 నాటికి 23 జలమార్గాలను ప్రారంభించాలని, 2035 నాటికి పోర్ట్ ప్రాజెక్టలలో 82 బిలియన్ అమె రికన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని భారతదేశం యోచిస్తోంది. మారిటైమ్ ఇండియా విజన్ 2030 ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యం కలిగి ఉన్న మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచడం కూడా దీని లక్ష్యం. నియంత్రణ సంస్థ కొత్త పోర్టులను అభివృద్ధి చేయడం, షెడ్యూల్డ్ పోర్టులను నియంత్రించడం, ఫిర్యాదులను పరిష్కరించడం మరియు మేజర్ మరియు నాన్-మేజర్ పోర్ట్‌ల మధ్య వివాదాలను పరిష్కరించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటుంది. ఇంకా బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మయన్మార్‌లతో కనెక్టివిటీని పెంపొందించడం ద్వారా వాటర్‌వేస్ కనెక్టివిటీ ట్రాన్స్‌పోర్ట్ గ్రిడ్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

సముద్రయానంలో నావికుల పాత్ర కీలకమైంది. నావికుడు అంటే ఏ రకమైన సముద్ర ఓడలోనైనా సేవ చేయడానికి నియమించబడిన వ్యక్తి. తాజా అంచనాల ప్రకారం భారతీయ నావికుల సంఖ్య మొత్తం 2,50,000గా ఉంది. నావికులను సరఫరా చేసే దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. చైనా, ఫిలిప్పీన్స్ మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ గణాంకాల ప్రకారం భారతదేశం దాదాపు 10% ప్రపంచ నావికులను అందిస్తుంది. 2013 మరియు 2017 మధ్య నాలుగు సంవత్సరాలలో భారతీయ నావికులకు షిప్‌బోర్డ్ ఉద్యోగాలలో 42.3% వృద్ధి కనిపించింది. గత దశాబ్దంలో భారతీయ నావికుల సంఖ్య 270 శాతం గణనీయమైన వృద్ధి రేటును చవిచూసింది.

సముద్ర మార్గం భద్రతా సవాళ్లను కలిగి ఉంటుంది. ఆయుధాలు పేలుడు పదార్థాల స్మగ్లింగ్‌తో సహా ఉగ్రవాద కార్యకలాపాలకు సముద్ర మార్గం అనుకూలం కావడంతో తిరుగుబాటు గ్రూపులు సముద్రతీర ప్రాంతాలను చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం ఉప యో గించుకోవచ్చు. భారతదేశానికి సముద్ర సరిహద్దు వివాదాలు ఉన్నాయి. సర్ క్రీక్ ప్రాంతంపై పాకిస్తాన్‌తోను, సముద్ర సరిహద్దుపై బంగ్లాదేశ్‌తో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ప్రాదేశిక జలాల భద్రతను నిర్ధారించేటప్పుడు ఈ వివాదాలను నిర్వహించడం పరిష్కరించడం ఒక క్లిష్టమైన సవాలు. నివేదించబడని మరియు నియంత్రణ లేని ఫిషింగ్ దేశ సముద్ర భద్రత ఆర్థిక ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుంది. మన జలాల్లో అక్రమ చేపలు పట్టే కార్యకలాపాలలో నిమగ్నమైన విదేశీ నౌకలు సముద్ర వనరులను క్షీణింపజేస్తాయి. స్థానిక మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం చూపుతాయి.సముద్ర అమలు సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా నౌకాశ్రయాలు సముద్ర మౌలిక సదుపాయాలను భద్రపరచడం భారతదేశ మొత్తం భద్రతకు కీలకం. మాదకద్రవ్యాలు, ఆయుధాలు ఇతర నిషిద్ధ వస్తువులను స్మగ్లింగ్ చేయడానికి సముద్ర మార్గం అక్రమంగా ఉపయో గించబడుతోంది. మానవ అక్రమ రవాణా సముద్ర మార్గాల ద్వారా అక్రమ వలస దారుల తరలింపు అదనపు సవాళ్లను కలిగిస్తుంది. భారతదేశ కోస్ట్ గార్డ్ మరియు సముద్ర భద్రతా ఏజెన్సీలు ఈ సమస్యలు రాకుండా దేశాన్ని కాపాడుతున్నారు. నావికా రంగంలో డిజిటల్ టెక్నాలజీలపై పెరుగుతున్న ఆధారపడటం సైబర్ బెదిరింపులకు లోనయ్యేలా చేస్తుంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లలో కీలకమైనవి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు. ఇవి దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించడం సముద్ర భద్రతలో కీలకమైన అంశం. చమురు చిందటం అక్రమంగా డంపింగ్ చేయడం ఇతర పర్యావరణ నేరాలు సముద్ర పర్యావరణ వ్యవస్థలకు ఇబ్బంది కలిగించే అంశాలు. వీటిని ఎదుర్కోవడానికి సమర్థవంతమైన నిఘా మరియు ప్రతిస్పందన సామర్థ్యాలు అవసరం.

# అటకెక్కిన ఆరు స్మార్ట్‌సిటీల అభివృద్ధి ప్రణాళికలు

- గత పాలక పక్షానికి పేరొస్తుందన్న అక్కసుతోనే అన్నింటినీ పక్కకు
- దాదాపు పడకేసిన రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులు
- తమ ప్రాంతానికి చేసిన మేలు ఏమీ లేదంటున్న సామాన్య ప్రజలు
- ఒక్క ప్రాజెక్టులో ఒక్క శాతం పని కూడా జరగలేదన్న ఆరోపణలు
- కనీసం తాగునీరు, సాగునీరు కూడా అందించడం లేదని ఆగ్రహం

బి.వి.రమణ
9440740015



అభివృద్ధిలో మిగతా రాష్ట్రాలతో పోటీపడాలని సహజంగా ఏ ప్రభుత్వమైనా అనుకుంటుంది. దీనికోసం ప్రభుత్వ అధినేతలు తీవ్రంగా శ్రమిస్తుంటారు. అభివృద్ధి విషయంలో తామే నెంబర్ వన్‌గా ఉండాలని ముఖ్యమంత్రులు అందరూ భావిస్తారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఏమాత్రం మొహమాటం లేకుండా అభివృద్ధి అనే అంశాన్ని అటకెక్కించిందన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఆధునిక సాంకేతికతను అనుసంధానించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, నగరాల సమగ్రాభివృద్ధికి దోహదం చేసేలా.. టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు స్మార్ట్‌సిటీల అభివృద్ధి ప్రణాళికలను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు నగరాలను స్మార్ట్ సిటీలుగా ఎంపిక చేసింది. అదే మోడల్‌లో మరో ఆరు నగరాలను అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ ప్రతిపాదనలను పక్కన పెట్టింది. గత ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు పూర్తి చేయిస్తే అప్పటి పాలకులకు పేరొస్తుందన్న అక్కసుతోనే.. ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం నుంచి గొప్పగొప్ప రాజకీయ నాయకులు ఉద్భవించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా రాయలసీమ ప్రాంతానికి చెందిన నేతనే. అయితే జగన్మోహన్ రెడ్డి కడప బిడ్డను అని చెప్పుకోవటం తప్ప రాయలసీమ ప్రాంతానికి చేసిన మేలు ఏమీ లేదని సామాన్య ప్రజలు అంటున్నారు. రాయలసీమకు జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించదన్నారు. ప్రధానంగా రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పట్టించుకోలేదన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయం టున్నారు నీటిరంగ నిపుణులు. అంతేకాదు ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి తెలుగుదేశం హయాం లో జరిగిన అన్ని పనులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేసిందన్న విమర్శలున్నాయి. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ సర్కార్ వచ్చాక రాయలసీమకు సంబంధించి ఎక్కడా కనీసం ఒక్క ప్రాజెక్టులో ఒక్క శాతం పని కూడా జరగలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టల సంగతి దేవుడెరుగు కనీసం తాగునీరు, సాగునీరు కూడా అందించడం లేదని రాయలసీమ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో ఊళ్లకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. సీమ వాసులు పొట్ట చేత పట్టుకుని వలసలు పోతున్నారు. సమీప పట్టణాల్లో కూలి పనులకు, ఇతర జిల్లాల్లో మిర్చి కోతలకు వెళు తున్నారు. ఏ గ్రామం చూసినా ఇళ్లకు తాళాలు వేసే దర్శనమిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులతో సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌లో రహదారులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్న ఆరోపణ లున్నాయి. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన స్మార్ట్ సిటీల తరహాలో శ్రీకాకుళం, ఒంగోలు, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, ఏలూరు నగరాలను తీర్చిదిద్దేందుకు టీడీపీ ప్రభుత్వంలో తయారు చేసిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టింది. కేంద్రం ఎంపిక చేసిన అమరావతి, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి స్మార్ట్ సిటీల్లోనూ అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అమరావతి స్మార్ట్‌సిటీ గురించి.. మాట్లాడుకోవడానికేమీలేదు. ఏదో కక్ష గట్టినట్లే పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గత ప్రభుత్వ హయాంలో.. 21 ప్రాజెక్టులను అమరావతి స్మార్ట్ సిటీ పరిధిలో ఆమోదించగా.. ఇందులో 10 ప్రాజెక్టులను వైఎస్సార్సీపీ సర్కార్ పూర్తిగా వెనక్కి తీసేసుకుంది. మరో.. 11 ప్రాజెక్టుల పనుల్ని అసంపూర్తిగా వదిలేసింది. దానికి నిదర్శనమే ఎక్కడివక్కడే గుట్టలుగా పోగుబడిన ఈ విద్యుత్ కేబుళ్లు. మంచినీటి పైపులైన్లు కూడా.. మట్టి కొట్టుకుపోయాయి. మౌలిక వసతుల కల్పన కోసం.. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి తెప్పించిన సామాగ్రి.. పిచ్చిమొక్కల మధ్య పాడుబడిపోతోంది. విశాఖపట్నం, కాకినాడలోనూ కొన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి కాలేదు. స్మార్ట్‌సిటీల అభివృద్ధికి తన వాటాగా కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకుందనే విమర్శలున్నాయి. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు ఆధునిక సాంకేతిక వ్యవస్థను పౌరసేవల్లోనూ అనుసంధానించేలా స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రంలో నాలుగు నగరాలే ఎంపికయ్యాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్న విమర్శలున్నాయి. పల్లెలు, అలాగే శివారు గ్రామాల్లో పరిస్థితి ఘోరంగా ఉందంటున్నారు స్థానికులు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అధ్వాన్న పరిస్థితికి నిరసనగా కిందటేడాది తెలుగుదేశం పార్టీ %--% జనసేన ఉమ్మడిగా ఇచ్చిన పిలుపునకు అనూహ్య స్పందన వచ్చింది. తమ ప్రాంతా ల్లో రహదారులపై ఉన్న గుంతల ఎదుట రెండు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. అధ్వానంగా తయారైన రహదారులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలిజేసేలా ఆందోళనకు దిగారు. అంతేకాదు గ్రామాలకు కనెక్టింగ్ రహదారులు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ పెట్టలేదన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. సహజంగా రహదారులు, విద్యుత్, నీటి సదుపాయాల కల్పనకు ఎంత భారీగా ఖర్చు పెడితే అంత ఎక్కువగా అలాగే ఆర్థికంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. అయితే ఈ విషయాన్ని జగన్మో హన్ రెడ్డి పట్టించుకోలేదంటున్నారు సామాజిక శాస్త్రవేత్తలు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తే ఐటీ సెక్టార్ బాగా అభివృద్ధి చెందుతుందనీ, ఫలితంగా తమకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆంధ్రప్రదేశ్ యువత భావించింది. ఉద్యోగాల కోసం తాము ఇకనుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదని భావించారు. మంగళగిరి లేదా మరో ప్రాంతం ఐటీ హబ్‌గా రూపుదిద్దుకుంటుందని ఆంధ్రప్రదేశ్ యువత ఆశించింది. అయితే ఆంధ్రప్రదేశ్ యువత ఆశలపై నీళ్లు చల్లింది జగన్మోహన్ రెడ్డి సర్కార్. ఐటీ సెక్టార్‌ను పూర్తిగా అటకెక్కించింది. దీంతో యువత తీవ్ర అసంతృప్తితో రగిలిపోయింది. ఐటీ సెక్టార్‌లో కొలువుల కోసం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు వెళ్లడం మొదలెట్టారు.

స్మార్ట్ సిటీలను జగన్మోహన్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్న ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అమరావతి స్మార్ట్ సిటీ పరిధిలో 21 ప్రాజెక్టులను ఆమోదించారు. ఇందులో 10 ప్రాజెక్టులను జగన్మోహన్ రెడ్డి సర్కార్ పూర్తిగా వెనక్కి తీసుకుంది. మరో 11 ప్రాజెక్టుల పనులను అసంపూర్తిగా వదిలే సింది. దీనికి నిదర్శనమే ఎక్కడికక్కడే గుట్టలుగా పోగుబడిన విద్యుత్ కేబుళ్లు. స్మార్ట్ సిటీలో మౌలిక వసతుల కల్పన కోసం, గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి తెప్పించిన సామగ్రి చివరకు పిచ్చిమొక్కల మధ్య కనిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజుల్లో అందరూ భావించారు. అయితే పారి శ్రామికంగా రాష్ట్రా న్ని అభివృద్ధి చేయడానికి సర్కార్ ఎటువంటి చొరవ చూపలేదన్న విమర్శలున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రాజధాని అమరావతి పనులు పక్కన పెట్టినట్లే.. మెట్రోరైలు ప్రాజెక్టుల ప్రతిపాదనని అటకెక్కించినట్లే.. ఆరు స్మార్ట్ సిటీల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను కూడా జగన్ ప్రభుత్వం తొక్కి పెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాలుగు స్మార్టసిటీల పనుల పురోగతిపైనా గత నాలుగేళ్లలో సీఎం జగన్ ప్రత్యేకంగా సమీక్షలు జరపలేదు. పనుల పూర్తి చేయాలని అధికారులకు ఇచ్చిన ఆదేశాలు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గడువు 2023 జులైతో ముగిసినా ఇప్పటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి.

అంతేకాదు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పనితీరు చూసి యూ టర్న్ తీసుకున్నారని ఇండస్ట్రియల్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ సందర్భంగా వెనక్కి వెళ్లిన కార్ల కంపెనీల పేర్లను ప్రస్తావిస్తున్నారు. ఏమైనా అభివృద్ధితోనే సంక్షేమం ముడిపడి ఉండాలంటున్నారు ఆర్థికవేత్తలు. అప్పుడే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందంటున్నారు. అయితే సంక్షేమం పేరుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని అటకెక్కించేశారన్న విమర్శలు ఆర్థికవేత్తల నుంచి వినిపిస్తున్నాయి.

# పాక్, చైనా భారత్ పై దాడి చేస్తున్నాయి

- సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ మావే అనే వితండ వాదం
- ప్రతి సారీ కాశ్మీర్ అంశాన్ని తెర మీదకు తెస్తున్న పాక్
- రెచ్చగొట్టే ప్రసంగాలు, భారత్ భూభాగం పై చైనా పతాకం
- మన భూభాగాలకు రకరకాల పేర్లు పెడుతూ రెచ్చగొడుతోంది
- శిఖరాగ్ర సమావేశలలో సమస్యలపై నవ్వుల పాలవుతున్నా సిగ్గులేని తనం



కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

నిజం ఈ మధ్యకాలం లో పాక్, చైనా దేశాలు కూడ బలుక్కొని మాటలతో దాడి చేస్తున్నాయి. పాక్ ఏమో కాశ్మీర్ మాదే అంటుంది. అనేక దేశాల శిఖరాగ్ర సమావేశలలో సమస్యలపై స్పందించక కాశ్మీర్ విషయాన్ని ప్రస్తావించి పలు మార్లు నవ్వుల పాలు అయింది. కొందరు పాక్ నాయకులు కాశ్మీర్ కోసం వేయి సంవత్సరాలు యుద్ధం చేస్తాం అని ప్రకటించడం, భారత్ వెను వెంటనే పాక్ కు గట్టి సమాధానం చెప్పడం తెలిసిందే. అయినా పాక్ కాశ్మీర్ అంశాన్ని తెర మీదకు తెస్తోంది. ఇది ఇల ఉండగా చైనా కూడ భారత్ పై మాటలు యుద్ధం కొనసాగిస్తోంది. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ మావే అనే వితండ వాదం చేస్తోంది. అవి ఎప్పటికి భారత్ లో అంతర్భాగలే అని భారత్ తేల్చి చెప్పినా చైనా తన ధోరణి మార్చుకోలేక ప్రవర్తిస్తోంది. రెండు దేశలా మధ్య వాస్తవాదీన రేఖ మధ్య సమస్యలు సమసి పోలేదు. ఈ నేపథ్యంలో చైనా తాజాగా అరుణాచల్ మాదే అని చెప్పడం ఆ దేశ పైత్యానికి నిదర్శనం. అరుణాచల్ లో భారత్ ప్రధాని మోదీ పర్యటిస్తే వివాదం సృష్టించింది. ఇప్పుడు తాజాగా అరుణాచల్ ప్రదేశ్ లోని కొన్నిటికి చైనా పేర్లు పెట్టడం ఆ దేశ కండ కావరం తెలియజేస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికి భారత్ దే. అక్కడ ఓ ప్రభుత్వం ఉంది, ముఖ్యమంత్రి, గవర్నర్, శాసన సభ ఉంది. మొత్తం పరిపాలన భారత్ దే. కేవలం పేర్లు మార్చినంత మాత్రాన అరుణాచల్ చైనా వశం కాదు. ఇల పాక్, చైనా దేశాలు ఒకదాని తర్వాత ఒకటి మాటలతో దాడి చేయడం చూస్తుంటే అవి రెండు మాట్లాడుకుని చేస్తున్నాయా అనే అనుమానం కలుగుతోంది. చైనా, అరుణాచల్ ను హస్తగతం చేసుకోవాలంటే యుద్ధం చేయవలసిందే. ఆ నెపంతోనే అరుణాచల్ ప్రదేశ్ లో తమ పేర్లు పెట్టడం ఇలా భారత్ ను రెచ్చగొడుతోంది. చైనా, భారత్ యుద్ధం వస్తే అమెరికా భారత్ వైపు ఉంటుంది. అది తెలిసే చైనా మిన్నకుండిపోయి మాటలతో ప్రచ్చన్న యుద్ధం చేస్తోంది. పాక్ కూడ అంతే భారత్ పై దాడి చేయడానికి ఎట్టి పరిస్థితులలో కూడ సాహసించదు. పాక్ సరే బుద్ధి, జ్ఞానం లేదు, రాదు కూడ. మరి చైనా కు కొంచెం కూడ ఇంగితజ్ఞానం కొరవడటం శోచనీయం. అరుణాచల్ ప్రదేశ్ పై పదే, పదే మాదే అని అంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని భారత్ లోని పౌరులే ఆ దేశానికి బుద్ధి చెబుతారు. భారత్ సంయమనం పాటిస్తుంటే అది రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. యుద్ధం వస్తే అంతర్జాతీయ స్థాయిలో జరుగుతుంది. అది ఎంతో ప్రమాదకరం. ఇప్పటికే రష్యా, ఉక్రైన్ యుద్ధం వలన రెండు దేశాలు నష్టపోయాయి. తాజాగా ఇజ్రాయెల్, హమాస్ కాల్పులు జరుపుతూ గాజ, రాఫా లను నిర్వీర్యం చేస్తోంది. పౌరులు, చిన్నారులు, స్త్రీలు, వృద్ధులు మరణించారు. గాయాలు పాలైనవారు సరైన వైద్యం అందక పలు అవస్థలు పడుతున్నారు. ఇది గుండెలను పిండేసే సంఘటన. అవి చూసే భారత్ వెనుకంజ వేస్తోంది. అయినా యుద్ధం భారత్ అభిమతం కాదు. భారత్ ఎప్పుడు శాంతి నే కోరుతుంది.

సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకుంటుంది.

శాంతి కాముక దేశమని విశ్వం లోనే భారత్ కు పేరు ఉంది. కాశ్మీర్ భారత్ దే అని పలు దేశాలు చెబితే అది మిన్నకుండి పోయి మాటలతోనే దాడి చేస్తోంది.డ్రాగన్ దేశం అలా కాదు. రెచ్చగొట్టే ప్రసంగాలు, భారత్ భూభాగం పై చైనా పతాకం ఎగురవేయాలని, సమయం కోసం ఎదురుచూస్తోంది. ఇది భారత్ నిశి తంగా గమనిస్తోంది. భారత్ ఎప్పుడు కూడ ఒక దేశ భూభాగం ఆక్రమించదు. దాని పరిధిలో అది ఉంటుంది.

విశ్వం లో ముందు దేశాలు ఐక్యంగా ఉంటూ, సహాయ, సహకారాలు అందించుకుని, సమస్య లు చర్చల ద్వారా పరిష్కరించుకుని మనుగడ సాగించాలి. యుద్ధం వస్తే అది వినాశనానికి హేతువు. అది తెలిసే భారత్,పాక్, చైనా లు ఎంత మాటలు యుద్దానికి దిగినా మిన్నకుండిపోయింది. యుద్ధం చేయలేక కాదు. దాని పర్యవసానాలు గ్రహించి , శాంతిని కోరుతుంది. ఇది చైనా, పాక్ దేశాలు గ్రహించి తెలుసు కుంటే మేలు పలు దేశాలు హర్షిస్తాయి. ఇప్పటికైనా చైనా అరుణాచల్ ప్రదేశ్ విషయంలో మిన్నకుంటే మంచిది. అరుణాచల్ ప్రదేశ్ ఇప్పుడు కాదు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు కూడ భారత్ లో అంతర్భాగమే.

# బెట్టింగ్ మాయజాలంలో కురుకుపోతున్న యువత

ఈ మధ్యకాలంలో ఐపీఎల్ - 2024 17 వ సీజన్ ప్రారంభం పుణ్యమా అని ఒక్కసారిగా బెట్టింగ్ దందా చాప క్రింద నీరులా విస్తరిస్తూ పడగవిప్పి బుసలు కొడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత ఆందోళనకరమైన విషయం. ఎందుకంటే ముమ్ముందు ఎంతో ఉజ్వల భవిష్యత్ వున్న యువత ఈ మాయదారి బెట్టింగ్ ఉచ్చు లో పీకలదాక కురుకుపోయి అటు ఎంతో అమూల్యమైన డబ్బును కోల్పోవడంతో పాటు,ఇటు చదువులను ఆటకెక్కిస్తూ అదోగతి పాలుఅవుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. అయితే ఈ బెట్టింగ్ జాడ్యాన్ని, జూదాన్ని అరికట్టడానికి పోలీసు డిపార్ట్మెంట్ వారు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికి అవేవి కూడా పూర్తిస్థాయిలో సత్పలితాలను ఇవ్వకపొవ్వడం అత్యంత దురదృష్టకరమైన విషయం.అన్నింటికి మించి ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై, అడుగుజాడలపై సరిఅయిన పర్యవేక్షణ కొరవడటం, మొబైల్ ఫోన్లను వారికి అప్పనంగా అప్పజెప్పి చోద్యం చూస్తుండటంతో విద్యార్థులు సెల్ ఫోన్లను ఉపయోగించి బెట్టింగ్ అనే ఈ అనాగరిక క్రీడకు పదే పదే అజ్యం పోస్తూ, దాసోహం అవుతూ, పెడ దారిన పయనిస్తూ తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కొండంత,గంపెడు ఆశలపై నీళు చల్లుతుండటం ఎంతైనా బాధాకరమైన విషయం. విద్యార్థులు క్రికెట్ మ్యాచ్ లు ఆడటం, చూడటంలో ఏ మాత్రం తప్పు లేదు కాని ఇలా వేలం వెర్రిలా క్షణికావేశంలో మంచి ఏదో, చెడు ఏదో కూడా తెలుసుకోలేని ఈ తెలిసి తెలియని పసివయస్సులో బెట్టింగ్ అనే మాయదారి జూదంలో అడుగుపెట్టడమే కాదు,

అందులో నుంచి బయటపడలేక ఒక్కొక్కసారి ఆ అనాగరిక పోకడ మూలాన వేలాది,లక్షలాది రూపాయలు పోగొట్టుకొని ఆత్మహత్యలు సైతం చేసుకుంటుండటం మనం తరచుగా న్యూస్ పేపర్లలో, సోషల్ మీడియా ఛానెల్లలో చూస్తూ ఉంటాము అనే విషయం ఎవరూ కూడా



కాదనలేని జగమెరిగిన సత్యం కూడా. అయితే మంచి ఉన్నత చదువులు చదువుకొని రేపటి దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాల్సిన నేటి యువత, విద్యార్థులు ఇలా బెట్టింగ్ లాంటి విష క్రీడలో కాలు మోపుతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత శోచనీయమైన, ఏ మాత్రం మింగుడుపడని విషయం. ఏదిఏమైన ఇప్పటికయినా విద్యార్థుల తల్లిదండ్రులు కళ్ళు తెరచి, నిద్రాణావస్థ నుండి మేల్కొని తమ పిల్లలను వారి మానాన వారిని విచ్చలవిడిగా వదిలివెయ్యకుండా, కాస్తంత భాద్యతతో వ్యవహారిస్తూ వారిని అనుక్షణం ఓక కంట కనిపెడుతూ వారి ఉన్నత, ఉజ్వల భవిష్యత్ కు బంగారు బాట వేయాల్సిన గురుతర భాద్యత ప్రతి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపై ఎంతైనా వుంది. ఏమైనా పోలీసు డిపార్ట్మెంట్ వారు సైతం ఈ బెట్టింగ్ అనే ఈ విష మాయాజాలన్ని పెంచి పోషిస్తున్న వారిపై కొరడా గుళిపించి, వారి భరతం పట్టి, ఈ అనాగరిక క్రీడను కుక్కటి వ్రేళ్ళతో సహా పేకలించేందుకు నడుం బిగిస్తే ఈ సమాజం, ఈ సమాజంలోని యువతకు ఎంతో గొప్ప మేలు చేసినవారవుతారు. అలాగే బెట్టింగ్ అనే ఈ విష నాగు, సర్పం నేటి విద్యార్థుల పాలిట ఓక పెను శాపం కాకముందే ఈ సమాజంలోని బాధ్యత గల ప్రతి పౌరుడు సత్వరమే మేల్కొని ఈ బెట్టింగ్ నిర్ములనకు తమ వంతుగా యుద్ధ ప్రాతిపదికన ఓక భగీరథ ప్రయత్నం ఖచ్చితంగా గావించాలి. అప్పుడే నేటి యువత, విద్యార్థుల భవిష్యత్ ముమ్ముందు మరో పది కాలాలపాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లితీరుతుంది!

- బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గత బీఆర్‌స్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది : బల్మూరి వెంకట్



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు,నిరుద్యోగులు పూర్తిగా నిర్లక్షానికి గురి కాబడ్డారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేసాం. నేడు తుక్కుగూడ లో జరిగే బహిరంగ సభకు విద్యార్థులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలి అని పిలువునిస్తున్నా. ఈనెల 8నుండి 19వరకు మేనిఫెస్టో ని రోజుకు రెండు పార్లిమెంట్ పరిధిలో ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తాము. రాష్ట్రంలో 16పార్లిమెంట్ స్థానాలకు పైగా గెలుపే లక్షంగా పోరాడుతాం.
కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన వుంది. ఫీజు లేకుండా టెట్ పరీక్ష పెట్టె విధంగా ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది. ఫోన్ ట్యాప్పింగ్ ధ్వారా వ్యక్తుల స్వేచ్ఛని హరించిన నీచ చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది.
ఫోన్ టాంపింగ్ లో కల్వకుంట్ల ఫ్యామిలీ పాత్ర లేకుంటే... ఎందుకు వాళ్ళు ఉలిక్కి పడుతున్నారు. కేసీఆర్ , కల్వకుంట్ల కుటుంబ బందీ విముక్తి చేసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో నేతలు చేరుతున్నారు.
ఏ ఒక్క నేతను పార్టీలో చేరాలని మేము బలవంతపెట్టడం లేదని బల్మూరి వెంకట్ తెలిపారు.

# కచ్చతీవుపై స్పందించిన శ్రీలంక



కొలంబో: లోక్సభ ఎన్నికల వేళ భారత్లో కచ్చతీవు ద్వీపం వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఐదు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ పూర్తి నిర్లక్ష్యంగా ఈ దీవిని శ్రీలంక కు ఇచ్చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా శ్రీలంక మత్స్యశాఖ మంత్రి డగ్లస్ దేవానంద స్పందించారు.

- ప్రస్తుత తమిళ రాజకీయాల్లో కచ్చతీవు అంశం రగడ
- భారత్‌లో ఎన్నికల సమయం కనుకే ఇలాంటి వ్యాఖ్యలు
- ఈ ప్రాదేశిక జలాల్లో రెండువైపులా చేపలు పట్టుకోవచ్చు
- కన్యాకుమారికి దిగువన వెస్ట్‌బ్యాంక్ భారత్‌కు దక్కింది
- శ్రీలంక మత్స్యశాఖ మంత్రి డగ్లస్ దేవానంద

కచ్చతీవును భారత్ తిరిగి స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్లకు ఎలాంటి ఆధారమూ లేదని వ్యాఖ్యానించారు.
ఇప్పుడు భారత్లో ఎన్నికల సమయం నడుస్తోంది. ఇలాంటి ప్రకటనలు వినిపించడం సహజమే. 1974 నాటి ఒప్పందం ప్రకారం.. కచ్చతీవును శ్రీలంకకు అప్పగించినా, ఇరుదేశాల మత్స్యకారులు ప్రాదేశిక జలాల్లో రెండువైపులా చేపలు పట్టుకోవచ్చు. అయితే 1976లో మరో ఒప్పందం కుదిరింది అని గుర్తు చేశారు. దాని ప్రకారం..సముద్రంలో సరిహద్దులు విభజించారు. ఒక దేశం జాలరులు మరొకరి జలాల్లో చేపల పట్టడం నిషిద్ధం. కన్యాకుమారికి దిగువన వెస్ట్బ్యాంక్ పేరుతో పిలిచే ఒక ప్రాంతం ఉంది. విస్తృఎత వనరులతో ఉన్న ఆ ప్రాంతం కచ్చతీవు కంటే 80 రెట్లు పెద్దది. 1976 ఒప్పందం ప్రకారం అది ఇండియాకు దక్కింది అని దేవానంద వెల్లడించారు.
కచ్చతీవుపై ఎన్నికల రచ్చ
ఇదిలా ఉంటే..
ఈ ఏడాది ఇప్పటివరకు 178 మంది భారత మత్స్యకారుల్ని, 23 ఫిషింగ్ నౌకలను శ్రీలంక ప్రభుత్వం అదువులోకి తీసుకుంది. తమిళనాడు జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిన ప్రతిసారీ... వారిని విడిపించాలని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రానికి లేఖలు రాస్తున్నారు.
వారి అరెస్టులను మోదీ అడ్డుకోవడంలేదని డీఎంకే నేతలు విమర్శిస్తున్నారు.
వాటిని గట్టిగా తిప్పికొట్టడంతో పాటు కాంగ్రెస్, డీఎంకేలను ఒకేసారి ఇరకాటంలో పెట్టడం కోసమే భాజపా నేతలు కచ్చతీవు అంశాన్ని తెరపైకి తెచ్చినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వికసిత్ భారత్ అంటే అంబానీ, ఆదానీలేనా..?

- బడుగులు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి
- కేంద్రంలో 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి
- జూన్‌లో పార్లమెంటు వద్ద భారీ ప్రదర్శన
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టే పార్టీకే మద్దతు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః వికసిత్ భారత్ అంటే..అంబానీ, అదానీల అభివృద్ధి కాదని, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందిన నాడే దేశం అభివృద్ధి చెందినట్లని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటీకరించే కుట్రలు జరుగుతున్నాయని, దీంతో రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతిని, రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగాలు రావని, వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నారు. శుక్రవారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో వివిధ ప్రభుత్వరంగ శాఖలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఏళ్ల తరబడి లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిమీద ఉద్యోగాలు నియమిస్తూ కాలయాపన చేస్తున్నారు. దీని మూలంగా ప్రభుత్వ యంత్రాంగం బలహీనంగా తయారయింది. అనేక శాఖలలో ఉద్యోగాలు లేక నిర్వీర్యం అయ్యాయి. రైల్వే శాఖలో 3 లక్షల 50వేల ఉద్యోగాలు ఖాళీగా ఉండి నిర్వీర్యం అయ్యాయి. జాతీయ బ్యాంకులలో ఒక లక్ష 80000 ఉద్యోగాలు ఖాళీగా ఉండి బ్యాంకు కార్యకలాపాలు స్తంభించిపోతున్నాయి, అలాగే ఐఏయస్ లో 1680, ఐపీయస్ లో 1470 ఉద్యోగాలు ఖాళీగా ఉండి ఏళ్ల తరబడి పేరుకు పోతున్నాయి, అలాగే గ్రేడ్-1 సర్వీస్ లో 2000, గ్రేడ్-2 సర్వీస్ లో 4000, గ్రేడ్-4 సర్వీస్ లలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను, బ్యాంకులను ప్రైవేటీకరణ చేయరాదని విమర్శించారు. ఇప్పటికే 37 ప్రభుత్వరంగ సంస్థలను బ్యాంకులను ప్రైవేటీకరణ, విలీనం చేసి లక్షలాది ఉద్యోగులను రోడ్డున పడేశారు. పైగా ప్రైవేటీకరణ చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కలిగి ఉండవు. దీని మూలంగా ఈ వర్గాలకు అన్యాయం జరుగుతుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తూ ఉద్యోగాలు చేపట్టాలని నిర్ణయించారు. పోయిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారు. అధికార పార్టీ - ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు యున్నందున గెలువు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో యుంది. బిఆర్ఎస్ పార్టీలలో బలంగా యున్నవి. బీజేపీ కేంద్రంలో అధికారంలో యుంది. బి.సి.లకు ఇవ్వడానికి ఎవరు సాకులు చెప్పనవసరం లేదు. ఈ మూడు పార్టీలు బి.సి.లకు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం నినాదం ఇస్తూ పరుగులు తీస్తుంటే మన రాష్ట్రంలో అన్ని స్థాయిలలో టికెట్ల కేటాయింపులలో, నామినేటెడ్ పోస్ట్ ల కేటాయింపులలో బీసీలకు అన్యాయం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి బీసీలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. బీసీ బిల్లుకై వచ్చే జూన్ నెలలో చలో బీసీ చేపట్టి పార్లమెంటు వద్ద వేలాది మంది బీసీలతో భారీ ప్రదర్శన చేపడతామని చెప్పారు. బీసీల హక్కులకై జరిగే పవిత్ర పోరాటంలో రాజకీయ పార్టీలకతీతంగా బీసీలంతా ఏకమై పోరాటంలో పాల్గొనాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోల జనార్దన్, నందగోపాల్, అనంతయ్య, చౌటుపల్లి సురేశ్, ఉదయ్ నేత,టి. రాజ్ కుమార్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాషింగ్ మెషిన్‌లా మారిన బీజేపీ

- కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల
- పేదలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటన
- పార్టీ కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక న్యాయ్. నారీ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్‌లకు ప్రాధాన్యం
- మోడీ అంటే నిరంకుశం నియంతృత్వం
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ను పేదలకు అంకితం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. శుక్రవారం బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి, పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్రలో 5 పిల్లర్లపై దృఎష్టి పెట్టామని చెప్పారు. అవి యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక న్యాయ్. నారీ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్ అని ఆయన వివరించారు. వాటి ఆధారంగా 25 గ్యారంటీలు పొందుపరిచామన్నారు. యువ న్యాయ్లో భాగంగా అప్రెంటిస్‌షిప్ తప్పనిసరి చేస్తామన్నారు. అప్రెంటిస్ చేసేవారికి ఏడాదికి కనీసం రూ.1 లక్ష లభించేలా పథకాన్ని రూపొందించామని తెలిపారు. ఇక పేద మహిళకు ఏడాదికి రూ.1 లక్ష మద్దతుగా అందిస్తామన్నారు.
ఇక కిసాన్ న్యాయ్లో భాగంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. శ్రామిక్ న్యాయ్లో భాగంగా రూ.400 కనీస కూలీ నిర్ణయిస్తామని చెప్పారు. హిస్సేదారీ న్యాయ్లో భాగంగా కులాల వారిగా జన గణన చేస్తామని.. అయితే ఎవరు ఎంత సంఖ్యలో ఉంటే వారికి అంత వాటా దక్కేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
కులగణన ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా జరిగేది కాదన్నారు. అన్ని వర్గాల్లోని పేదలకు న్యాయం అందించడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇక ఆర్థిక న్యాయ్లో భాగంగా ఆర్థిక న్యాయం, నిరుద్యోగం, పన్నుల సంస్కరణలు ఉన్నాయన్నారు. పరిశ్రమలు, మౌలిక వసతులు సైతం పెంపొందిస్తామని చెప్పారు. రాజ్య న్యాయ్లో భాగంగా రాష్ట్రాలకు న్యాయం చేస్తాం... అందులోభాగంగా ఈశాన్య రాష్ట్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు.
రాష్ట్రాలు ఎదుర్కొనే ప్రకృఎతి వైపరీత్యాల్లో చట్ట ప్రకారం కేంద్రం అందించే మద్దతు అందేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే దేశ అంతర్గత భద్రతను దృఎష్టిలో పెట్టుకుని రక్షా న్యాయ్ ఏర్పాటు చేశామని... అందులో విదేశీ విధానం కూడా ఉందన్నారు. మన విదేశీ విధానం ఇన్నాళ్లుగా విజయవంతమైందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పర్యావరణ్ న్యాయ్ అంశాన్ని కూడా అందులో పొందుపరిచామని... అయితే దీన్ని పూర్తిగా అధ్యయనం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.
భారతదేశానికి సరికొత్త దశా దిశా నిర్దేశించేలా ఈ మేనిఫెస్టో ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భూమి మీదే నడుస్తుంది తప్ప.. ఆకాశానికి నిచ్చెన వేయలేదన్నారు.. ఇంకా చెప్పాలంటే.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వాస్తవికతకు చాలా దగ్గరగా ఉందన్నారు. సాధ్యం కానీ లక్ష్యాలు నిర్దేశించుకోలేదని.. అలాగే మేము మోసపూరితంగా వ్యవహరించ లేదన్నారు. అయితే చేయగల్గిందే చెప్పామని.. చెప్పిందే చేసి చూపించామని.. ప్రస్తుతం చేయగల్గిందే మేము ఈ మేనిఫెస్టోలో పొందుపరిచామన్నారు. అందుకోసం ఆయా రంగాల నిపుణులతో సైతం చర్చించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంచిత వర్గాలు, పీడిత, పేద, మహిళ, యువ వర్గాలకు అందకుండా పోయిన న్యాయాన్ని అందిస్తామని పదేళ్ల కాలంలో పేదలకు అందకుండా పోయిన ఫలాలు సైతం అందిస్తామని ఇదే తమ హామీ అని ఆయన స్పష్టం చేశారు.
గత యూపీఏ హయాంలో పదేళ్లలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని.. పనికి ఆహార పథకం, ఆహార భద్రతా చట్టం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి వాటిలో కొన్నిమచ్చుతునకలని.. అయితే వాటిని అమలు చేసే వరకు సోనియా గాంధీ గట్టి పట్టుదలతో పని చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ మోదీ పదేళ్ల పాలనలో పేదల కోసం ఒక్క పని కూడా చేయలేకపోయారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నెహ్రూ హయాంలో ఏర్పాటైనట్టు మోదీ హయాంలో పెద్ద పరిశ్రమలు ఏమైనా ఏర్పాటు అయ్యాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక శాస్త్ర, విజ్ఞాన ఆవిష్కరణలు జరిగాయన్నారు. ఈ మోదీ హయాంలో గత ప్రభుత్వాలను తిట్టిపోయడం తప్ప చేసిందేమీ లేదని చెప్పారు.
మేము ఇవ్వబోతున్న హామీలను మేము అమలు చేసి చూపించామన్నారు. హిమాచల్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమలు చేసే చూపించినవే తాము ఈ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు ఆయన వివరించారు. ఇక కాంగ్రెస్ పార్టీపై మోదీ అనుసరించిన దుష్టనీతి గురించి ఈ సందర్భంగా మీకు వివరించాలన్నారు. మా పార్టీకి రూ.3వేల కోట్లకు పైగా ట్యాక్స్ పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. ఇది లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ అవుతుందా? ఇది ప్రజాస్వామ్య విధానమా? అని ఆయన ప్రశ్నించారు.
మోదీ అంటే నిరంకుశం.. నియంతృఎత్వమని అభివర్ణించారు. వాటిని వదిలించుకోవాలంటే మోదీని గద్దె దించాలన్నారు. . కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ గ్యారంటీలను ఇంటింటికి తీసుకెళ్లినప్పుడే మార్పు అనేది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. లేదంటే మనం ఆశించే మార్పు సాధ్యం కాదన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి అర్థమయ్యేలా చెప్పినప్పుడే మన లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. అయితే చందా తీసుకురా.. కాంట్రాక్ట్ తీసుకో అన్నదే బీజేపీ విధానమని.. అవినీతి రూపుమాపామని గొంతు చించుకుని మాట్లాడతారని బీజేపీ నేతలపై మల్లిఖార్జున ఖర్గే మండిపడ్డారు.ఆ పార్టీ వాషింగ్ మెషీన్లా మారిందని అభివర్ణించారు. ఆ పార్టీలో చేరగానే ఎన్ని కేసులున్నా సరే క్లీన్ అయిపోతారని ఎద్దేవా చేశారు. టు దర్యాప్తు సంస్థలతో బెదిరించి, అటు దొంగలను పార్టీలో చేర్చుకుంటున్నారంటూ బీజేపీ నేతలలపై మల్లిఖార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి సెటైర్లు



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతులు, మహిళలు, యూత్ టార్గెట్‌గా ఈ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసింది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నోట్ల ముద్రణ ఏమైనా చేస్తారేమో... తెలియడం లేదని వ్యంగ్యాస్త్రాలు పేల్చారు. శాసనసభ ఎన్నికల్లో డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అనేక హామీలను ముందుగా కాంగ్రెస్ అమలు చేయాలన్నారు.
యూత్ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్, ఎస్సీ.. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయాలన్నారు. దళితుడని బాబూ జగ్జీవన్ రామ్‌ను ప్రధాని కాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలను జగ్జీవన్ రామ్ వ్యతిరేకించారన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించటానికి జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి మహిళకు ఏడాదికి రూ.లక్ష..

- కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీల వరద
- మేనిఫెస్టోను రిలీజ్ చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే




న్యూఢిల్లీ... లోక్సభ ఎన్నికలు 2024 కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. పాంచ్ న్యాయ్ సూత్రం ఆధారంగా ఒక్కోన్యాయ్ కింద ఐదు హామీలు చొప్పున మొత్తం కింద 25 హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. పార్టీ మాజీ అధినేత్రి సోనియా గాంధీ, ముఖ్య నేతలు రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. మేనిఫెస్టో కమిటీకి కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం నేతృఎత్వం వహించారు. యువత, మహిళలు, రైతులు, కూలీలపై ప్రత్యేక దృఎష్టి సారించారు. ఈ హామీలే తమను ఎన్నికల్లో విజయం సాధించేలా చేస్తాయని, అధికారాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్ విశ్వసిస్తోంది.
పార్టీ మేనిఫెస్టోలో 5 న్యాయ్ లో భాగంగా 25 హామీలు ఉన్నాయి. ఈ మేనిఫెస్టోలో రైతు న్యాయం, మహిళా న్యాయం, యువత న్యాయం, కార్మిక న్యాయం, భాగస్వామ్య న్యాయం వంటి 5 న్యాయాలు ఉన్నాయి. పేద కుటుంబానికి చెందిన మహిళకు ప్రతి సంవత్సరం రూ.లక్షతో పాటు, కేంద్ర ప్రభుత్వ కొత్త ఉద్యోగాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు, ఆశా, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కార్యకర్తలకు అధిక వేతనాల హామీని పార్టీ ప్రకటించింది.
కుల గణన నిర్వహించి, రిజర్వేషన్ల 50 శాతం పరిమితిని రద్దు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధర, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, కార్మికుల ఆరోగ్యంపై హక్కుల కల్పన, రోజుకు కనీస వేతనం రూ.400 గా పట్టణ ఉపాధి హామీ వంటి వాగ్దానాలను కాంగ్రెస్ ఇచ్చింది. మేనిఫెస్టో విడుదలకు ముందు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ హామీల ప్రచారం ప్రారంభించింది. ఈ ప్రచారం కింద 14 వేర్వేరు భాషల్లో ముద్రించిన హామీ కార్డులను దేశం అంతటా 8 కోట్ల కుటుంబాలకు పంపిణీ చేయనున్నారు.

**కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఇవే...**
50శాతం రిజర్వేషన్ పరిమితి పెంపు
దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహణ
ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు 50శాతం ఇస్తున్న రిజర్వేషన్ పరిమితి పెంచడం కోసం రాజ్యాంగ సవరణ
ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో పది శాతం కోటా అన్ని కులాలు, వర్గాలకు వివక్ష లేకుండా అందగజేత
ప్రజలందరి ఆరోగ్య సంరక్షణ కోసం రూ.25 లక్షల వరకు నగదు రహిత బీమా
పేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆర్థిక సాయం
కిసాన్ న్యాయ్ పేరుతో రైతులకు భరోసా
కనీస మద్దతు ధర చట్టం
విద్యార్థులకు రూ.లక్ష ఆర్థిక సాయం
+ జంటలకు గుర్తింపు
వృఎద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం తరఫున సామాజిక న్యాయం కింద ఆర్థిక సాయం నెలకు రూ.200-500 నుంచి రూ.1000కి పెంపు
సీనియర్ సిటిజన్లకు నిర్లక్ష్యం, దుర్వినియోగం, ఒంటరిగా విడిచిపెట్టడం, ఆర్థిక మోసం వంటి సందర్భాల్లో న్యాయ సేవలను సులభంగా పొందేలా చర్యలు
దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను కఠినంగా అమలు
వర్గానికి చెందిన జంటలను గుర్తించడానికి కొత్త చట్టం
బ్రెయిలీ లిపి, సంకేత భాషను భాషలుగా గుర్తింపు
రైతులకు రుణమాఫీ
రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ
ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన పోస్టులను ఏడాదిలో భర్తీ
ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్షిప్ రెట్టింపు
రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ
ప్రతి జిల్లాలో లైబ్రరీలతో కూడిన అంబేద్కర్ భవనాలు
వైద్యులు, వైద్యసిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టం
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్
ఉపాధి హామీ పథకం కూలీ రోజుకు రూ.400కు పెంపు
అగ్నిపథ్ రద్దు, జమ్ముకశ్మీర్కు రాష్ట్రహోదా
రైట్ టు అప్రంటీస్ చట్టం
అగ్నిపథ్ పథకం రద్దు
జమ్ముకశ్మీర్కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరణ
ప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫీజుల రద్దు
మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు.
ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించేలా చర్యలు.
మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు
తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టానికి సవరణ

# బాబూ జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః దివంగత నేత బాబూ జగ్జీవన్ రాంను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జె.దశరథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి 117.వ.బాబు జగ్ జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో జన్మించిన జగ్జీవంరాం కేంద్రమంత్రిగా ఉప ప్రధానిగా ఆయన సేవలను ఈ సంధర్భంగా కొనియాడారు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలోనే కాకుండా ఆరోజు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా పనిచేసిన మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సమైక్య రాష్ట్రం లో ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి పలు జిల్లాలలో అప్పట్టికి రాష్ట్రంలో లేని బాబు జగ్గీవన్ రాం విగ్రహాలను ఏర్పాటు చేయించారని తెలిపారు. ముఖ్యంగా లాల్ బహుదూర్ స్టేడియం వద్ద ఆనాడు నగరంలో బాబూ జగ్గీవాన్ రామ్ విగ్రహము ఏర్పాటుతో పాటు .ఆయనకు భారత రత్న అవార్డు ఇవ్వాలని దివంగత మాజీ సీఎం అన్న నందమూరి తారక రామారావు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సంగతని స్మరించుకున్నారు.వారికీ నేటికీ న్యాయం జరగలేదన్నారు. గతంలో కేంద్రం ప్రకటించాల్సి ఉండగా..భారత రత్న అవార్డు నోచుకోలేదు . ఉప ప్రధాని జగ్ జీవన్ రాం కు కేంద్రం భారత రత్న అవార్డు ప్రకటించాలని జె.దశరథ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ నెగ్గిన సీటుపై కాంగ్రెస్ ఫోకస్

- మెదక్ సీటు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది
- ప్రధాన ప్రత్యర్థిని మానసికంగానూ దెబ్బకొట్టే వ్యూహం
- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః ఇందిరమ్మ నెగ్గిన సీటుపై కాంగ్రెస్ గట్టి ఫోకస్ తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గిన కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలకూ మాంచి ఊపుమీద వెళ్తోంది. ప్రత్యర్థి పార్టీల నుంచి భారీఎత్తున నాయకులను చేర్చుకుంటూ దూకుడు చూపుతోంది. ప్రజల్లో ఉన్న సానుకూల వాతావరణాన్ని సొమ్ముచేసుకోవాలని చూస్తోంది. ఇదే క్రమంలో ఒక్క స్థానంపై మాత్రం గట్టిగా కన్నేసింది. ఈ సీటు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదే కాక.. అక్కడ గెలవడం ద్వారా ప్రధాన ప్రత్యర్థిని మానసికంగానూ దెబ్బకొట్టినట్లు అవుతుందని ఆలోచిస్తోంది. ప్రధానిని అందించిన నియోజకవర్గం ఉమ్మడి ఏపీ రెండుసార్లు భారతదేశానికి ప్రధాన మంత్రిని అందించింది. అదెలా సాధ్యం..? తెలుగు జాతి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు మాత్రమే కదా.. ఇక్కడినుంచి ప్రధాని అయింది అనుకుంటున్నారా? అయితే, ఆయన కంటే దాదాపు 8 ఏళ్ల ముందే దివంగత నేత ఇందిరాగాంధీ ఉమ్మడి ఏపీ నుంచి ప్రధాని అయ్యారు. అదెలాగంటే.. ఎమర్జెన్సీ విధింపు కారణంగా 1978 ఎన్నికల్లో దారుణ పరాజయం ఎదుర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ, ఇందిరా గాంధీ. కానీ, 1980 నాటికి పరిస్థితులు మారాయి. ఇందిర స్వయంగా మెదక్ లోక్ సభ స్థానం నుంచి గెలిచారు. ఆ ఎన్నికల్లో రాయ్ బరేలీ నుంచి కూడా ఇందిర నెగ్గినా.. మెదక్ ను అట్టిపెట్టుకున్నారు. మెదక్ ఎంపీగా ఉండగానే హత్య 1984లో మెదక్ ఎంపీగా ఉండగానే ఉగ్రవాదుల తూటాలకు బలయ్యారు ఇందిరా గాంధీ. విశేషం ఏమంటే భారత ప్రధానిగా ఉంటూనే మెదక్ జిల్లా పరిషత్ సమావేశానికి ఓ సభ్యురాలి (ఎంపీ హోదాలో)గా ఆమె హాజరయ్యారు. అలా చరిత్రలో మెదక్ స్థానం నిలిచిపోయింది. కాగా, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మెదక్ ను ఎలాగైనా నెగ్గాలని రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. ఇందులో భాగంగా మెదక్ పార్లమెంటు స్థానం పరిధిలోని నేతలతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఇటీవలి ఎన్నికల్లో మెదక్ నుంచి ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరఫున నెగ్గారు. ఆయన తండ్రి హనుమంతరావు గతంలో మెదక్ ఎమ్మెల్యేగానూ పనిచేశారు. ఈ ఊపును కొనసాగిస్తూ మెదక్ లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకునేలా వ్యూహ రచన చేస్తున్నారు. బీఆర్ఎస్ ను భారీ దెబ్బ కొట్టాలని మెదక్ లోక్ సభ స్థానం పరిధిలోనే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ కీలక నాయకుడు హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట స్థానాలు ఉన్నాయి. అంతేగాక.. మెదక్ ఆ పార్టీ సిటింగ్ స్థానం. వచ్చే ఎన్నికల్లో గనుక అక్కడ కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్ కు అది పెద్ద దెబ్బనే

# వైసీపీకి ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ రాజీనామా

అనంతపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : అధికార వైసీపీలో నేతల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి షేక్ మహ్మద్ ఇక్బాల్ రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్కు ఆయన లేఖ రాశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మండలి చైర్మన్కు సైతం మహమ్మద్ ఇక్బాల్ ఫ్యాక్స్తో పాటు ఈ మెయిల్ పంపించారు. 2027 మార్చి వరకు తనకు ఎమ్మెల్సీ పదవి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలతోనే ఈ పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని శాసనమండలి చైర్మన్ను విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో టీడీపీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఆయన కండువా కప్పుకోనున్నారు. అయితే గత ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా మహ్మద్ ఇక్బాల్ బరిలో దిగారు.

టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. అనంతరం ఆయనకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. అలాగే హిందూపురం లోక్సభ నియోజకవర్గం ఇన్చార్జీగా నియమించారు. ఆ కొద్దిరోజుల తర్వాత ఆ నియోజకవర్గ ఇన్చార్జీ బాధ్యతలు ఆయన నుంచి పార్టీ అధినేత వైయస్ జగన్ తప్పించి ఆ బాధ్యతలను దీపిక అనే మహిళకు అప్పగించారు. దీంతో ఇక్బాల్ను పక్కన పెట్టినట్లు అయింది. ఆ క్రమంలో ఆయన తీవ్ర ఆవేదనకు గరయ్యారని సమాచారం.

నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు సాధ్యమైనంత దూరంగా ఉంటూ వస్తున్నారని తెలుస్తోంది. అదీకాక.. హిందూపురం వైసీపీలో గ్రూప్ రాజకీయాలకు పెట్టింది పేరు. దీంతో ఆ గ్రూప్ రాజకీయాలకు సైతం ఇక్బాల్ తీవ్ర కలత చెందారని సమాచారం. పోలీస్ ఉన్నతాధికారి అయిన ఇక్బాల్ పదవి విరమణ అనంతరం వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే.

## సూపర్-6 పథకాలతో

# ప్రజల జీవితాల్లో వెలుగులు



- భూహక్కు చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులు తాకట్టే
- అధికారంలోకి రాగానే భూహక్కు చట్టం రద్దు
- రైతు సమస్యలపై జగన్కు అవగాహన లేదు రైతులంటే గౌరవం లేదు
- ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకూ యేడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం
- నకిలీ బ్రాండ్లతో మహిళల మాంగళ్యాలు తెంచి ఖజానా నింపుకుంటున్న జగన్
- నకిలీ బ్రాండ్లు అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతాం
- యువత జీవితం చీకట్లో ఉంది అన్ని వర్గాలు సంక్షోభంలోకి వెళ్లాయి
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఉద్యోగం వచ్చేదాకా రూ.3 వేల నిరుద్యోగ భృతి
- నరసాపురం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

నరసాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : భూ హక్కు చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తుల తాకట్టేనని, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జగన్ కొత్తగా తెచ్చిన భూహక్కు చట్టం వల్ల ఎవరి ఆస్తులకూ రక్షణ ఉండదన్నారు. బ్రిటీష్ పాలకులు కూడా చేయని ఘోరమైన పనులు జగన్ చేస్తున్నాడని మండిపడ్డారు. భూ దాహంతో ఇటీవల ఒంటిమిట్టలో చేనేత కుటుంబాన్ని జగన్ రెడ్డి ముఠా బలితీసుకుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో శుక్రవారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మీరు రెండు బటన్లు నొక్కాలి. పార్లమెంట్ అభ్యర్థికి కమలం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తుపై నొక్కాలి. ఆ గాజుగ్లాస్ జగన్ గుండెలపై నిలబడాలి. రాబోయే ఎన్నికలు మన జీవితాలు సరిదిద్దుకునేందుకు వచ్చే అవకాశం అని పిలుపునిచ్చారు. యువత జీవితం చీకట్లో..అన్ని వర్గాలు సంక్షోభంలో : ఐదేళ్లుగా ఈ జలగ పాలనలో అందరం బాధితులయ్యాం. మన జీవితాలు బుగ్గిపాలయ్యాయి. యువత జీవితం చీకట్లోకి వెళ్లింది.. అన్ని వర్గాలు సంక్షోభంలోకి వెళ్లాయి. ఏపీలో ఒక్క రైతు అయినా బాగున్నాడా? కాటన్ దొర ధవళేశ్వరం బ్యారేజ్ కట్టాడు. నేటికీ ఆయన మన మనసులో నిలిచిపోయారు. మనకు తిండి పెట్టే రైతన్న పరిస్థితి జగన్ పాలనలో కుదేలైంది. రైతు సమస్యలపై జగన్ కు అవగాహన లేదు...రైతంటే గౌరవం లేదు. సాగు, రైతును ముంచేశాడు. గోదావరి డెల్టా చరిత్రలో ఇంతటి దయనీయ స్థితి ఎప్పుడూ చూడలేదు. ధాన్యం నింపుకోవడానికి రైతులకు కనీసం గోనె సంచి ఇవ్వలేకపోయాడు. దేశం మొత్తంలో మన రాష్ట్రంలోనే 93 శాతం మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. 2014లో మన ప్రభుత్వమే రైతు రుణమాఫీ చేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగ చేశాం. కోసాలో ఆక్వా రంగాన్ని ఆదుకున్నాం. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి రూ.7,500లే ఇచ్చి చేతులు దులుపుకున్నాడని విమర్శించారు.

**ఆక్వారంగానిక పూర్వవైభవం :** జగన్ మాటలు చూస్తే కోటలు దాటతాయి. చేతలు మాత్రం గడప దాటవు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ఆక్వా రంగానికి పూర్వ వైభవం తెస్తాం. రూ.1.50లకే కరెంటు ఇస్తాం. ఎన్డీయే ప్రభుత్వం రాగానే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇచ్చి ఆదుకుంటాం. రాజకీయాలంటే సేవాభావమని పవన్ కల్యాణ్ చాటిచెప్పాడు. జన సైనికులు ఉత్సాహంగా ఉన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరోసారి నష్టపోకూడదనే ఉద్దేశంలో పొత్తుకు చొరవ చూపింది పవన్ కల్యాణే. మేమంతా జట్టు కట్టాం. దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని నరేంద్ర మోదీ కష్టపడుతున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047కి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తయారవుతుంది. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. ఏపీలో 160పైగా ఎమ్మెల్యే స్థానాలు మనమే గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు.

**5వ తారీకు వచ్చినా ఉద్యోగులకు జీతాల్లేవ్ :** ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చి మన నెత్తిపై కుంపటి పెట్టాడు. 5వ తారీకు వచ్చినా ఇంత వరకూ ఉద్యోగులకు జీతాలు పడలేదు. వృాఎద్ధులకు పింఛను ఇవ్వకుండా శవ రాజకీయాలు చేసిన నీచుడు జగన్. వైసీపీ డీఎన్ఏలోనే శవ రాజకీయం ఉంది. తండ్రి చనిపోతే సానుభూతి పొందాడు. బాబాయ్ ని తానే చంపించి ఓటేయమని అడిగాడు. పాత సినిమాలో నాగభూషణం ఉండే వాడు. వాళ్లే చంపేసి వాళ్లే దండేసి ఆ కేసు వేరే వారి పై తోస్తాడు...అలాంటి వ్యక్తిత్వం జగన్ ది. ఫ్యాన్ అరిగిపోయింది... తిరగని ఫ్యాన్ మనకు అవసరమా? ఫ్యాన్ ను ముక్కలు ముక్కలు చేసి చెత్తకుప్పలో పడేయాలి. బచ్చా జగన్ కు నేనేంటో చూపిస్తా. నరసాపూర్ ఎక్స్ ప్రెస్ స్పీడ్ పెంచాలి. జాబ్ రావాలంటే ఎన్డీఏ రావాలి. పరిశ్రమలు తెచ్చే శక్తి మాకే ఉందని హామీ ఇచ్చారు.

**సూపర్-6 పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు :** దేశంలోనే 24 శాతం నిరుద్యోగత ఉన్న రాష్ట్రం ఏపీ. భవిష్యత్ లో యువతకు రూ.20 లక్షలఉద్యోగాలు ఇస్తాం. మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. యేటా జాబ్ క్యాలండర్ ఇస్తాం. ఉద్యోగాలు ఇచ్చేవరకూ నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృాఎతి ఇస్తాం. నరసాపురంలో యువతకు స్థానింగానే ఉద్యోగాలు ఇస్తాం. జగన్ రెడ్డి మనకు ఏం చేశాడయ్యా అంటే జే బ్రాండ్ తెచ్చాడు. డ్రగ్స్ తో యువత భవిష్యత్ నాశనం చేశాడు. వైసీపీ నేతలే గంజాయి అమ్మే పరిస్థితులు తెచ్చారంటే ఏమనాలి?. అన్ని చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులపాలు చేసిన జగన్ రెడ్డిని చిత్తుగా ఓడించండి. సూపర్ -6 కార్యక్రమాల ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తెస్తాం. మహిళలకు డ్వాక్రా పెట్టింది నేను. ఆస్తిలో మహిళలకు సమానహక్కు ఇచ్చింది టీడీపీ. ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెట్టింది టీడీపీ. మహాశక్తి ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకుంటాం. ఆడబిడ్డల భద్రతకు భరోసా ఇస్తాం. రూ.10 ఇచ్చి రూ.100 దోచే మనిషి జగన్ రెడ్డి అని చంద్రబాబు విమర్శించారు.

**నకిలీ బ్రాండ్లు అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతాం :** నేను, నరేంద్రమోదీ చేసేది సంపద సృాఎష్టి. నేను సీఎంగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడున్నాయా? ఆనాడు బడ్జెట్ లో 19.9 శాతం సంక్షేమానికి ఖర్చు చేశాం. నేడు 10 శాతం కూడా ఖర్చు చేయడం లేదు. సంక్షేమ పథకాలను కక్షపూరితంగా రద్దు చేసి మాయమాటలు చెబుతున్న జగన్ రెడ్డి ఒట్టి బటన్ నొక్కుతున్నాడు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఆస్తుల మేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపేందుకు నకిలీ మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచాడని చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు.

# న్యాయ నిర్ణేతలు మీరే



- ఎవర్ని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించాలి
- హంతకులు చట్టసభలకు వెళ్లకూడదనే కడప నుంచి పోటీ
- పజల భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల
- కాంగ్రెస్‌లో చేరిన మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి

కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : తాను వైయస్ఆర్ బిడ్డనని, వైయస్ఆర్ ఎలా ప్రజలకు అందుబాటులో ఉన్నారో, అలాగే నేను ఉంటానని ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజలకు స్పష్టం చేశారు. వైయస్ఆర్ లాగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కడప జిల్లాలో న్యాయ యాత్రలో భాగంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల బరిలో ఓ వైపు వైయస్ఆర్ బిడ్డ, మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో నిందితుడు ఉన్నారన్నారు. ఓ వైపు న్యాయం ఉందని తెలిపారు. ఆ వైపు అధర్మం ఉంది..నా వైపు ధర్మం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆ వైపు అధికారం, నగదు ఉంది. మరి ప్రజలు ఎవరిని గెలిపిస్తారో నిర్ణేతలు మీరేనంటూ ఈ సందర్భంగా ప్రజలకు ఆమె సూచించారు. కడప లోక్సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆమెకు ప్రత్యర్థిగా, వైసీపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో కడపలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో వైయస్ అవినాష్ రెడ్డితోపాటు ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో కడప ఎంపీగా ఎవరు గెలుస్తారనే అంశంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇక ఇప్పటికే అంటే 2014, 2019లో జరిగిన వరుస ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి గెలుపొందారు. అయితే 2019 ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ షర్మిలను నిలబెట్టేందుకు ఆమె చిన్నాన్న వైయస్ వివేకానందరెడ్డి ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆయన హత్యకు గురయ్యారనే ఓ ప్రచారం అయితే నడుస్తోంది. అయితే కడప ఎంపీగా పోటీ చేయాలని వైయస్ వివేకానంద రెడ్డి చనిపోయే ముందు తనకు సూచించారని చెప్పిన విషయం విధితమే. ఇక కడప ఎంపీ అభ్యర్థులుగా అటు అధికార వైసీపీ, ఇటు పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల, మరోవైపు టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి బరిలో దిగారు. దీంతో కడప ఎంపీగా ప్రజలు ఎవరిని ఆదరిస్తారనే ఓ చర్చ అయితే జిల్లా వ్యాప్తంగా వాడి వేడిగా నడుస్తోంది.

**హంతకులు చట్టసభలకు వెళ్లకూడదనే కడప నుంచి పోటీ :** ఏపీ అభివృాఎద్ధి చెందాలన్నా, హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగనన్నను ఓడించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలువునిచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికే మళ్లీ వైసీపీ టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంతకులను కాపాడుకునేందుకే సీఎం పదవిని జగన్ వాడుకుంటున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో బస్సు యాత్రను ఆమె ప్రారంభించారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. బస్సు యాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉన్నారని, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారన్నారు. రుణమాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. ప్రత్యేకహోదా తీసుకొస్తానని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక బీజేపీకి తాకట్టు పెట్టారని ఆక్షేపించారు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి ఉండేవి. రాజధాని లేదు. పోలవరం పూర్తికాలేదు. రాష్ట్రంలో ఎలాంటి అభివృాఎద్ధి జరగలేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్పై ఒక్క అడుగూ ముందుకు పడలేదని, వైఎస్ఆర్ ఉండి ఉంటే అది పూర్తయ్యేదని చెప్పారు. ప్రజల భవిష్యత్ బావుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి నేను పోటీ చేయడానికి కారణం వివేకాను హత్య చేయించిన వారికే మళ్లీ ఎంపీ టికెట్ ఇవ్వడం. హంతకులను కాపాడేందుకు అధికారాన్ని వాడుతున్నారు. ఇది దుర్మార్గం కాదా? హంతకులు చట్టసభలకు వెళ్లకూడదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. ఒక వైపు రాజశేఖర్రెడ్డి బిడ్డ.. మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాష్ ఉన్నారు. ధర్మం కోసం ఒకవైపు నేను...మరోవైపు డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి. ఎవర్ని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించాలని షర్మిల అన్నారు.

**కాంగ్రెస్లో చేరిన కిల్లి కృాఎపారాణి :** ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృాఎపారాణి, ఆమె భర్త రామ్మోహనరావు కాంగ్రెస్లో చేరారు. వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్, వైకాపా కోసం ఎంతో కష్టపడ్డానన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానని, అలాంటి తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

మాకు వైఎస్ఆర్ దేవుడు. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృాఎద్ధి చెందుతుంది. షర్మిలలో వైఎస్ఆర్ను చూస్తున్నాం. ఆమె నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుంది. జగన్ ఒక నియంత. ఆయన్ను గద్దె దించాలి. కడప ఎంపీగా షర్మిలకు అవకాశం కల్పించాలని కృపారాణి అన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణమే

# జై మహాభారత్ పార్టీ లక్ష్యం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదరికం లేని సమాజ నిర్మాణమే మా పార్టీ ప్రధాన లక్ష్యమని జై మహాభారత్ పార్టీ (జాతీయ స్థాయి) వ్యవస్థాపక అధ్యక్షుడు భగవాన్ శ్రీ అనంతవిష్ణు (ప్రభు) అన్నారు. శుక్రవారం మంగళగిరిలో జై మహాభారత్ జాతీయ పార్టీ రాష్ట్ర నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ మేనిఫెస్టోతో పాటు అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు - 2024 లో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 543 పార్లమెంట్ (లోక్ సభ) నియోజకవర్గాల్లో పోటీ చేయనున్న వివరాలను తెలిపారు. ప్రజలకు నిస్వార్థ సేవ చేయాలనుకునే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని మిగతా పార్టీల్లా కల్లబొల్లి కబుర్లు చెప్పి లబ్ధిపొందడం కోసం కాదన్నారు. పేదరికం లేని సమాజాన్ని సృాఎష్టించడమే జై మహాభారత్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రజలకు ఏవి అవసరమో అవే మా మేనిఫెస్టోలో రూపొందించామన్నారు. విశ్వసనీయత, విధేయతకు పెద్దపీట వేస్తూ అభివృాఎద్ధి సంక్షేమ పథకాలను అందరికీ అందచేస్తామన్నారు. ప్రజలకు సేవ చేయాలనుకునే నాయకులను, కార్యకర్తలను జై మహాభారత్ పార్టీ ఆహ్వానిస్తోందన్నారు. 'నిత్యం ప్రజాభివృాఎద్ధికోసం పాటుపడే జై మహాభారత్ పార్టీని ఆదరించి అక్కున చేర్చుకుంటారని భావిస్తూ ఈ ఎన్నికల్లో జై మహా భరత్ పార్టీని గెలిపించి, పేదరికం లేని సమాజ సృాఎష్టికి పాత్రులు కావాలని ఆయన ప్రజలను కోరారు. మేనిఫెస్టో ప్రపంచంలో ఏ పార్టీ కేటాయించని విధంగా మహిళలకు 100 శాతం సీట్లు కేటాయించి జై మహా భారత్ పార్టీ ఆడవారికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో పూర్తి మద్యపాన నిషేధం, భూ లక్ష్మీ పథకం ద్వారా అర్హులైన మహిళలకు 100 చదరవు గజాల భూమి పట్టాలు అందజేయడం, 'ధనలక్ష్మీ పథకం' ద్వారా ప్రతి మహిళకు 0.25 పైసల వడ్డీ చొప్పున లక్ష రూపాయల బుణ సౌకర్య కల్పన. 'గృాఎహలక్ష్మి పథకం' కింద ప్రతి కుటుంబానికి రూ.32,000 విలువ చేసే సోలార్ స్టవ్ ఉచితంగా అందజేస్తామని అనంతవిష్ణు ప్రభు పేర్కొన్నారు.

ఎల్పీజీ గ్యాస్ ను నిషేధించి ప్రతి ఇంటికి రూ.50కే బయో గ్యాస్ ,గోబర్ గ్యాస్ సిలిండర్, వంటింటికి సరిపడా నిత్యావసర వస్తువులను తక్కువ ధరకే అందించి ప్రజల కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసి, భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెం. 1 రాష్ట్రంగా చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. నదులను అనుసంధానం చేసి వ్యవసాయ భూములకు నీటివసతి కల్పించి, వ్యవసాయ రంగాన్ని అభివృాఎద్ధి చేసి, త్రాగునీటి వసతి కల్పించి, రాష్ట్రానికి సరిపడా విద్యుత్తును ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ★రాష్ట్రంలోని ప్రతీ గ్రామ పంచాయితీలో ప్రభుత్వ మార్కెట్ యార్డ్ను ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతుధరలను ముందుగానే ప్రకటించి, నష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకొని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఉచిత విద్యావిధానాన్ని



అమలు చేసి కుల, మత, జాతి, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులందరికి ఉపకారవేతనం అందిస్తామన్నారు. ఉచిత వైద్యం, మందుల పంపిణీ విధానాన్ని అమలు చేసి రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణను భాధ్యతగా నిర్వర్తిస్తామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అదనవు పన్ను భారాలను తగ్గించి, కొత్తపన్ను విధానాలను రూపొందించి ప్రజల ఆర్థిక ఇబ్బందులను నిర్మూలిస్తామని తెలియజేశారు. ప్రజలకు ఉపాధి కల్పించే విధి విధానాలను అమలు పర్చి నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటించి, ప్రకృాఎతి పర్యావరణాన్ని రక్షించే ఏర్పాట్లు చేసి, నాణ్యమైన రోడ్లు నిర్మించి రవాణావ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించి. అన్ని విధాల అవినీతి అక్రమాలను, అన్యాయాలను, అత్యాచారాలను, నేరాలను అదువు చేసి శాంతియుతమైన, సురక్షితమైన, సమర్థవంతమైన ప్రభుత్వాన్ని నడుపుతామన్నారు.

## చిన వెంకన్న సన్నిధి నుంచి దగ్గుబాటి పురంధరేశ్వరి ప్రచారం ప్రారంభం



ద్వారకాతిరుమల, సూర్య బ్యూరో ప్రతినిధి : కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ద్వారకాతిరుమల చిన్న వెంకన్న దేవస్థానంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. రాజమండ్ర ఎంపి అభ్యర్థిగా ఇక్కడి నుండి ప్రచారానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్రంలో పోటీకి ఎంపిక చేసిన అభ్యర్థులతో పాటు కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంగ్రెస్తో చిన్న వెంకన్న పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు కూటమి అభ్యర్థులకు విజయం చేకూర్చడం ద్వారా రాష్ట్రంలో మార్పును ప్రజలందరూ కోరుకోవాలని ఆమె పిలువునిచ్చారు అలాగే దేవస్థానం సిబ్బందిని ఎన్నికల విధుల్లో వినియోగించకుండా కేవలం భక్తుల సౌకర్యార్థం వారిని ఆలయాలకే పరిమితం చేయాలని ఎన్నికల కమిషన్ ని ఈ సందర్భంగా కోరుతున్నట్లు ఆమె తెలిపారు. ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. రాజమండ్ర ఎంపీ గా పోటీ నేపథ్యంలో ఎన్నికల పర్యటనల ముందు చిన వెంకన్న దర్శనం చేసుకున్నారు. శ్రీవారు, అమ్మవార్లను దర్శించి, పురంధేశ్వరి ప్రత్యేకపూజలుచేశారు. వరుసగా 4 రోజులు రాజమండ్ర లో బస చేసి కూటమి నేతలతో సమావేశాల్లో పురంధేశ్వరి పాల్గొన్నారు.

# పిఠాపురంలో జోరుగా చేరికలు

**కండువాలు కప్పి ఆహ్వానించిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు**



పిఠాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీలో చేరికలు ముమ్మరమయ్యాయి. యు. కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం మండలాలలోని వివిధ గ్రామాల నుంచి, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు మున్సిపాలిటీల్లోని పలు వార్డుల నుంచీ 225 మందికి పైగా ప్రముఖులు, వైసీపీ కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలన అంతం అవ్వడానికి పిఠాపురం వేదిక అయిందని, పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులుగా పవన్ కళ్యాణ్ ని గెలిపించుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా కదిలి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు బి. మహేందర్ రెడ్డి, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, నేమూరి శంకర్ గౌడ్, ప్రొ.కె.శరత్ కుమార్, కొలికొండ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ భవన్ అధికారుల నిర్వాకం

**బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మర్చిపోయిన వైనం**

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారుల నిర్వాకం విస్మయం కలిగిస్తోంది. మహా రాజకీయ నేత, ఆదర్శప్రాయమైన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఏపీ భవన్ అధికారులు మరచిపోయారు. ఎలాంటి వేడుకలు జరపలేదు. మరోవైపు రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ ఢిల్లీలోనే ఉన్నప్పటికీ ఈ నిర్వాకానికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించకపోవడానికి సరైన కారణాన్ని అధికారులు చెప్పలేకపోతున్నారు. అయితే తెలంగాణ భవన్ అధికారులు మాత్రం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ అధికారులను చూసైనా ఏపీ భవన్ అధికారులు మేల్కోనలేదు. కాగా శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. అన్ని పార్టీల నేతలు, నాయకులు జగ్జీవన్ రామ్కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదర్శప్రాయమైన ఆయన జీవితాన్ని గుర్తుచేసుకున్నారు.

# ట్రెండింగ్‌లో రిజైన్ జగన్ హ్యాష్‌ట్యాగ్

అమరావతి: ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రిజైన్ జగన్ హ్యాష్ట్యాగ్ ట్రెండింగ్లో ఉంది. సీఎం జగన్కు వ్యతిరేకంగా నెటిజన్ల ట్వీట్లతో ఈ హ్యాష్ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలిసేలా నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఎన్నికల వేళ రాజకీయ ప్రయోజనం కోసం వృాఎద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేయాలనే సామాజిక బాధ్యత విస్మరించిన జగన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ వందలాది మంది ట్వీట్లు చేస్తున్నారు. ఏపీలో అవ్వాతాతలకు మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# వైసీపీకి షాకిచ్చిన ఎన్నికల సంఘం

- జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు
- 48 గంటల్లో వివరణ ఇవ్వాలన్న ఈసీ

అమరావతి... టీడీపీ అధినేత చంద్రబాబుపై అభ్యంతరకర, అనుచిత వ్యాఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టడంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్కుమార్ మీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనేనని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదులకు సంబంధించి 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని మంత్రి జోగి రమేశ్, వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డికి గురువారం వేర్వేరుగా నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోవు స్పందించక పోతే తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘాని(ఈసీ)కి నివేదిక పంవుతామని హెచ్చరించారు. పింఛన్ల విషయంలో చంద్రబాబుపై జోగి రమేశ్ చేసిన ఆరోపణలతో పాటు అధికారిక ఎక్స్ ఖాతాలో తప్పుడు పోస్టులు పెట్టారని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సీఈవోకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన ఈ రెండు ఘటనల్లోనూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరిస్తూ ఈసీ ఇచ్చిన పత్రికా ప్రకటనలోని 47వ పేరాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రకటనలు, రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిత్వంపై దాడి, నిరాధార ఆరోపణలు చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. వర్ల రామయ్య సమర్పించిన ఆధారాలు, వీడియోల్లో ప్రవర్తనా నియమావళిని మీరు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది అని జోగి రమేశ్కు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ అధికారిక ఎక్స్ ఖాతాలో చంద్రబాబుకు దురుద్దేశాలు ఆపాదిస్తూ అభ్యంతరకర పోస్టులు ఉంచారని ఈ నెల 1న వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వీటిని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తోంది. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనే. ఆయన సమర్పించిన ఆధారాలను బట్టి ఇదే విషయం స్పష్టమవుతోంది అని అప్పిరెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు.

# షర్మిల ఎందుకు పోటీ చేస్తుందో..!

అమరావతి ,,, చంద్రబాబు స్వార్థంతో ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృాఎష్ణారెడ్డి తెలిపారు. ఆ స్వార్థంతోనే వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రలు చేశారని మండిపడ్డారు. వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్తో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. వాలంటీర్లను తప్పించాలని లేఖ ఇప్పించింది ఆయనే అని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థపై కుట్రతో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా పెరిగిపోయిందని విమర్శించారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందని.. కానీ చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరని సజ్జల విమర్శించారు.



# ప్రపంచాన్ని శాసించే బిలీనియర్లు

## ధనవంతులు 169.. సంపద 675 బిలియన్ డాలర్లు

## టాప్ టెన్‌లో ఒక్కడిగా నిలచిన రిలయన్స్ అధినేత

**ప్రపంచంలోని బిలియనీర్ల వార్షిక జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది ఇంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 141 మంది కొత్త బిలియనీర్ల పెరిగారు. ప్రపంచవ్యాప్తంగా 2,781 మంది బిలియనీర్ హెూదాను కలిగి ఉన్నారని ఫోర్బ్స్ ఈ అత్యంత సంపన్న వ్యక్తుల సామూహిక నికర విలువ అపూర్వమైన ఎత్తులకు ఎగబాకి, అస్థిరమైన 14.2 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు లకు చేరుకుంది. ఇది 2023లో నివేదించబడిన గణాంకాలతో పోలిస్తే 2 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది.**
**అంతేకాకుండా, బిలియనీర్ క్లబ్‌లో కొత్తగా ప్రవేశించిన 26 మందిని చేర్చుకోవడం వలన సంయుక్త నికర విలువలో ఆకట్టుకునే పెరుగుదలకు దోహదపడింది, 1.1 ట్రిలియన్‌గా ఉంది.**

**ఫోర్బ్స్ తన తాజా 'వరల్డ్స్ బిలియనీర్ల జాబితా'ను విడుదల చేసింది. ఇందులో 200 మంది భారతీయులు పాల్గొనగా.. ఈ భారతీయులు 954 బిలియన్ డాలర్ల సామూహిక సంపదను కలిగి ఉన్నారు. ఇది 2023లో నమోదైన 675 బిలియన్ డాలర్ల నుండి 41% పెరుగుదలను సూచిస్తుంది.**

### ముఖేష్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ బిలియనీర్ల జాబితాలో టాప్‌లో నిలిచారు. ప్రముఖ అమెరికన్ మ్యాగజైన్ ఫోర్బ్స్ 2024 ఏడాదికి సంబంధించి ప్రపంచ బిలియనీర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 200 మంది భారతీయులు ఉన్నారు. గతేడాది 169 మంది ఉండేవారు. వీరందరి సంపద 675 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ.56.30 లక్షల కోట్ల) నుంచి ఏకంగా 41 శాతం పెరిగి 954 బిలియన్ డాలర్ల(రూ. 79.60 లక్షల కోట్ల)కు చేరుకుంది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సంపద రూ. 6.92 లక్షల కోట్ల నుంచి 39.8 శాతం పెరిగి రూ.9.68 లక్షల కోట్ల(116 బిలియన్ డాలర్ల)కు పెరగడం ద్వారా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. దీంతో 100 బిలియన్ డాలర్ల క్లబ్లోకి ప్రవేశించిన మొదటి ఆసియా వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. గతేడాది 90.7 బిలియన్ డాలర్ల సంపదతో 10వ స్థానంలో ఉన్న అంబానీ.. ఈ ఏడాది ఓ మెట్టు పైకి ఎక్కారు. అలాగే, ప్రపంచంలోనే తొమ్మిదవ సంపన్న వ్యక్తిగా, ఆసియా అత్యంత ధనికుడిగా కూడా తన స్థానాన్ని నిలుపుకున్నారు

### నువ్వా నేనా?



అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మళ్లీ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా నిలిచారు. నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్న ఎలాన్ మస్క్‌ను జెఫ్ బెజోస్ అధిగమించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ప్రస్తుతం బెజోస్ ప్రస్తుత నికర విలువ 200బిలియన్ డాలర్లు కాగా.. మస్క్ సంపద 198బిలియన్ డాలర్లు.సోమవారం టెస్లా షేర్లలో 7.2శాతం క్షీణత నమోదు కావడంతో.. తొమ్మిది నెలల్లో మొదటిసారిగా మస్క్ తన స్థానాన్ని కోల్పోయాడు.గత సంవత్సరం టెస్లా సీఈఓ మస్క్ సుమారు 31బిలియన్ యుఎస్ డాలర్ల నష్టాన్ని చవిచూడగా.. అమెజాన్ వ్యవస్థాపకుడు 23 బిలియన్ డాలర్లు లాభపడ్డారు.జనవరి 2021లో మస్క్ 195 బిలియన్ డాలర్ల నికర విలువతో బెజోస్‌ను అధిగమించి తొలిసారి ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు.

### గౌతమ్ అదానీ



అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 84 బిలియన్ డాలర్ల నికర సంపదతో భారతదేశంలోని అత్యంత సంపన్నులలో రెండవ స్థానాన్ని పొందారు. గౌతమ్ అదానీ %వి%32 బిలియన్ల (ఆదాయం) అదానీ గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు, ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్ ఉత్పత్తి మరియు ట్రాన్స్‌మిషన్ మరియు గ్రీన్ ఎనర్జీ వంటి వాటిపై ఆసక్తి ఉంది.1988లో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థగా ప్రారంభమైన అదానీ గ్రూప్, కొనుగోళ్ల ద్వారా మరియు భారత ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుతో విస్తరించింది.అదానీ భారతదేశపు అతిపెద్ద విమానాశ్రయ ఆపరేటర్ మరియు అతని సొంత రాష్ట్రం గుజరాత్‌లోని భారతదేశంలోనే అతిపెద్దదైన ముంద్రా పోర్ట్‌ను కూడా నియంత్రిస్తుంది.జనవరి 2023లో, హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ మరియు అతని కంపెనీలపై ఆర్థిక మోసం మరియు స్టాక్ మార్కెట్ మానిప్యులేషన్ ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ ఎలాంటి తప్పు చేయలేదని కొట్టిపారేసింది. హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత క్షీణించిన అదానీ గ్రూప్ షేర్లు, ఒక సంవత్సరం తర్వాత గ్రూప్‌కు అనుకూలంగా భారత సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో గణనీయంగా కోలుకుంది.

### ఫోర్బ్స్ సంపన్నుల జాబితా 2024- ప్రపంచంలో టాప్ బిలియనీర్లు


లారీ ఎల్లిసన్
141 బిలియన్ డాలర్లు


వారెన్ బఫెట్
133 బిలియన్ డాలర్లు


బిల్ గేట్స్
128 బిలియన్ డాలర్లు


స్టీవ్ బాల్మెర్
121 బిలియన్ డాలర్లు


ముఖేష్ అంబానీ
116 బిలియన్ డాలర్లు


లారీ పేజీ
114 బిలియన్ డాలర్లు


సెర్గీ బ్రిన్
110బిలియన్ డాలర్లు


మైఖేల్ బ్లూమ్‌బెర్గ్
106 బిలియన్ డాలర్లు


అమాన్సియో ఒర్టెగా
103 బిలియన్ డాలర్లు


కార్లోస్ స్లిమ్ హేలు
102 బిలియన్ డాలర్లు


ఫ్రాంకోయిస్ బెటెన్‌కోర్ట్ మేయర్స్
99.5 బిలియన్ డాలర్లు


మైఖేల్ డెల్
91 బిలియన్ డాలర్లు


గౌతమ్ అదానీ
84 బిలియన్ డాలర్లు


జిమ్ వాల్టన్ & కుటుంబం
78.4 బిలియన్ డాలర్లు


రాబ్ వాల్టన్ – కుటుంబం
77.4 బిలియన్ డాలర్లు

### భారతీయ బిలియనీర్ల సంఖ్య ఇప్పుడు 200

గతేడాది 169గా ఉన్న భారతీయ బిలియనీర్ల సంఖ్య ఇప్పుడు 200కు చేరింది. రికార్డు స్థాయిలో 813 మంది బిలియనీర్లతో అమెరికా అగ్రస్థానంలో ఉండగా, 473 మంది బిలియనీర్లతో చైనా రెండో స్థానంలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే భారతదేశంలో 31 మంది బిలియనీర్లు పెరిగారు. ఇప్పుడు మొత్తం 200 మంది ఉన్నారు. చెప్పుకోదగ్గ ప్రస్తావనలలో సావిత్రి జిందాల్, 33.5 బిలియన్ డాలర్ల నికర విలువతో భారతదేశపు అత్యంత సంపన్న మహిళగా ఉద్భవించింది. గత సంవత్సరం ఆమె ఆరో స్థానంలో ఉండగా.. ఈసారి నాల్గవ స్థానానికి చేరుకుంది. ఫోర్బ్స్ 2024 జాబితా 25 మంది కొత్త భారతీయ బిలియనీర్‌లను పరిచయం చేసింది. ఇందులో నరేష్ ట్రెహాన్, రమేష్ కున్హికన్నన్, రేణుకా జగ్తియాని వంటి ప్రముఖులు ఉన్నారు, అయితే బైజు రవీంద్రన్, రోహికా మిస్త్రీ వంటి కొందరు వారి పేర్లు జాబితా నుండి పడిపోయారు.


శివ నాడార్
36.9 బిలియన్ డాలర్లు


సావిత్రి జిందాల్
33.5 బిలియన్ డాలర్లు


దిలిప్ షాంఘ్వి
26.7 బిలియన్ డాలర్లు


సైరస్ పూనావాలా
21.3 బిలియన్ డాలర్లు


కుషాల్ పాల్ సింగ్
20.9 బిలియన్ డాలర్లు


కుమార్ బిర్లా
19.7 బిలియన్ డాలర్లు


రాధాకిషన్ దమానీ
17.6 బిలియన్ డాలర్లు


లక్ష్మీ మిట్టల్
16.4 బిలియన్ డాలర్లు



## హెల్త్‌టెక్ స్టార్టప్‌లో క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ భారీ పెట్టుబడులు!

ఇంటివద్ద హెల్త్‌కేర్ సర్వీసులు అందించే స్వదేశీ హెల్త్‌టెక్ స్టార్టప్ 'క్యూరెలో' భారత క్రికెటర్, ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్కతా నెట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ రూ. 10 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు సంస్థ గురువారం వెల్లడించింది. అయ్యర్తో పాటు ఐఐఎంఏ వెంచర్స్, తరుణ్ కటియాల్ (జీ 5 వ్యవస్థాపకుడు), అమెరికాలోని కుటుంబ కార్యాలయాల నుండి కూడా భారీ మొత్తంలో క్యూరెలో పెట్టుబడులు పొందింది. ఇక 2022లో స్థాపించబడిన క్యూరెలో రోగులను డయాగ్నస్టిక్ ల్యాబ్లతో అనుసంధానం చేస్తుంది. ఇంటివద్దే రోగుల రక్త నమూనా సేకరణ, సకాలంలో నివేదికలను అందిస్తోంది. ఐఐఎంఏ వెంచర్స్, శ్రేయస్ అయ్యర్, పరిశ్రమ నిపుణుల నుండి తాజాగా వచ్చిన భారీ పెట్టుబడులు క్యూరెలోకి ఒక మైలురాయిని సూచిస్తాయని క్యూరెలో హర్షం వ్యక్తం చేసింది. ఇది పోటీతత్వంతో కూడిన భారతీయ హెల్త్కేర్ మార్కెట్లో తమ సంస్థ వృ‌ద్ధి పథంలో కొనసాగడానికి వేదికగా నిలుస్తుందని హెల్త్‌టెక్ స్టార్టప్ పేర్కొంది. ఈ సందర్భంగా క్యూరెలో వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ అర్పిత్ జైస్వాల్ మాట్లాడుతూ.. క్యూరెలో పెట్టుబడిదారుగా శ్రేయాస్ అయ్యర్ను స్వాగతిస్తున్నాం. ఈ సహకారం మమ్మల్ని వేగవంతమైన వృ‌ద్ధితో పాటు వినియోగదారులలో విశ్వసనీయ బ్రాండ్గా నిలబెడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మా వినియోగదారుల అవసరాలను తీర్చడంలో మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది అని ఆయన తెలిపారు.

ప్రతి ఒక్కరి దినచర్యలో ఆరోగ్యం, ఫిట్నెస్ కీలక పాత్ర పోషిస్తాయనేది ఎవరూ కాదనలేని వాస్తవం. ఇలా కీలకమైన హెల్త్కేర్ సర్వీసులను అందించడంలో సమర్ధవంతంగా, నిబద్ధతతో క్యూరెలో పనిచేస్తుంది. ఈ కంపెనీ డయాగ్నోస్టిక్స్,హెల్త్కేర్కి వినూత్నమైన, కస్టమర్ ఫ్రెండ్లీ విధానాన్ని కలిగి ఉంది అని అయ్యర్ చెప్పాడు. కాగా, ఈ నిధులు 'క్యూరెలో' తమ కార్యకలాపాలను మరింత విస్తరించడంలో కీలకం కానున్నాయి.

# ముంబై ఇండియన్స్ ఊపిరి పీల్చుకో
# రక్షకుడొచ్చేశాడు



ఐపీఎల్ 2024 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటివరకు 17 మ్యాచ్లు ముగిశాయి. నేడు ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్- చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగబోయేది 18వ గేమ్. ఈ రెండు జట్లు కూడా తమ నాలుగో మ్యాచ్ను ఆడబోతోన్నాయి. తమ అదృ‌ష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

ఇన్ని మ్యాచ్లు ముగిసిన తరువాత కూడా ఇంకా బోణీ కొట్టని జట్టు ఏదయినా ఉందంటే.. అది ముంబై ఇండియన్సే. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదా జట్టు. ఆడిన మూడు మ్యాచ్లల్లోనూ ఘోరంగా ఓడిపోయింది. ఒక్క పాయింట్ కూడా తన ఖాతాలో జమ చేసుకోలేకపోయింది. ప్రస్తుత పాయింట్ల పట్టికలో అట్టడుగున అంటే 10వ స్థానంలో నిలిచింది.

ఈ నెల 7వ తేదీన తన తదుపరి మ్యాచ్ ఆడబోతోంది హార్దిక్ సేన. రిషభ్ పంత్ సారథ్యాన్ని వహిస్తోన్న ఢిల్లీ కేపిటల్స్ను ఢీకొట్టబోతోంది. తన హోమ్ పిచ్ వాంఖెడే స్టేడియంలో షెడ్యూల్ అయిన గేమ్ ఇది. మధ్యాహ్నం 3:30 గంటలకు ఆరంభమౌతుంది. ముంబై ఇండియన్స్కు లైఫ్ అండ్ డెత్ గేమ్ ఇది.

తన తొలి మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ చేతిలో మట్టికరిచింది ముంబై. అనంతరం సన్రైజర్స్ హైదరాబాద్ దెబ్బకు తారెత్తింది. 277 పరుగులు రికార్డ్ స్కోర్ను ఛేదించలేకపోయింది. మూడో మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఇంకా దారుణంగా ఆడింది టీమ్. తొలుత బ్యాటింగ్కు దిగి నిర్ణీత 20 ఓవర్లల్లో 129 పరుగులే చేయగలిగింది. తన నాలుగో మ్యాచ్లో ఢిల్లీ కేపిటల్స్ను ఎదుర్కొనబోతోంది.

ఈ పరిస్థితుల్లో- ముంబై ఇండియన్స్కు గుడ్ న్యూస్ అందింది. టాప్ ఆర్డర్ డాషింగ్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. ఈ సాయంత్రం అతను జట్టుతో కలవబోతున్నాడు. గాయం కారణంగా ఇన్నాళ్లు సూర్యకుమార్ యాదవ్ క్రికెట్కు దూరంగా ఉంటూ వచ్చాడు. జాతీయ జట్టు తరఫున కూడా అతను కొంతకాలంగా ఆడట్లేదనే విషయం తెలిసిందే.

గాయపడ్డ సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్లో గడిపాడు. ఫిట్నెస్ టెస్టులన్నీ పాస్ అయ్యాడు అక్కడే. దీనితో అతను వందశాతం ఫిట్నెస్ సాధించినట్లు ఎన్సీఏ తెలిపింది. ఐపీఎల్ ఆడటానికి క్లియరెన్స్ ఇచ్చింది. దీనితో అతను బెంగళూరు నుంచి ముంబైకి బయలుదేరాడు.

ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్, నమన్ ధిర్/ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), టీమ్ డేవిడ్, గెరాల్డ్ కోయిట్జీ, పియూష్ చావ్లా, ఆకాశ్ మధ్వాల్, లూక్ వుడ్/క్వెనా మఫక, జస్ప్రీత్ బుమ్రా

డేవాల్డ్ బ్రెవిస్/రొమారియో షెఫర్డ్,

జెట్-స్కీయింగ్ చేస్తూ

## సరదాగా గడిపిన ముంబై ఆటగాళ్లు



ఐపీఎల్ 17వ సీజన్లో ముంబై ఇండియన్స్ (ఎంఐ) ఘోరంగా విఫలం అవుతోంది. ఇప్పటివరకు ఆడిన 3 మ్యాచుల్లోనూ ఆ జట్టు ఓటమి చవిచూసింది. దీంతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. మరోవైపు ఎంఐ కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యా జట్టును సరైన మార్గంలో నడిపించలేకపోతున్నాడని విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా ఆటగాళ్ల మధ్య సయోధ్య కుదర్చడం, వారిని కలుపుకుని వెళ్లడంలో పాండ్యా పూర్తిగా విఫలం అవుతున్నాడనేది క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. ఇది అతని కెప్టెన్సీపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇక వరుస పరాజయాలతో డీలాపడ్డ ముంబై ఆటగాళ్లు గురువారం జెట్-స్కీయింగ్ చేస్తూ సేద తీరారు. ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) తో మ్యాచుకు ముందు ఇలా ఎంఐ ప్లేయర్లు ఎంజాయ్ చేస్తూ కనిపించారు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, టీమ్ డేవిడ్తో పాటు మరికొంత మంది ఆటగాళ్లు ఇలా జెట్-స్కీయింగ్తో పాటు ఇతర సరదా ఆటలతో ఎంజాయ్ చేశారు. ముంబై ప్లేయర్స్ మధ్య విభేదాలు ఉన్నాయనే రూమర్లకు ఈ వీడియో చక్కటి సమధానం అని నెటిజన్లు అంటున్నారు. కాగా, ఈ నెల 7వ తేదీన డీసీతో ముంబై తలపడనుంది.



# గుజరాత్‌కు మరో ఎదురుదెబ్బ..

## డేవిడ్ మిల్లర్ జట్టుకు దూరమైన విషయాన్ని వెల్లడించిన కేన్ విలియమ్సన్

గురువారం నాటి మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) చేతిలో హోంగ్రౌండ్ (నరేంద్ర మోదీ స్టేడియం) లోనే గుజరాత్ టైటాన్స్ (జీటీ) పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమితో డీలా పడ్డ ఆ జట్టుకు ఇప్పుడు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ గాయం కారణంగా ఈ సీజన్లో రెండు వారాల పాటు ఆటకు దూరం కానున్నాడు. దీంతో ఈ రెండు వారాల్లో జీటీ ఆడే మ్యాచులకు అతడు అందుబాటులో ఉండడు. నిన్నటి పంజాబ్ మ్యాచ్లో కూడా మిల్లర్ ఆడలేదు. అతని స్థానంలో కేన్ విలియమ్సన్ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్లో కేన్ మామ 26 పరుగులు చేశాడు. ఇక 2022లో జీటీలో చేరినప్పటి నుండి మిల్లర్ జట్టుకు కీలక ఆటగాడిగా ఉన్నాడు. అతను హైదరాబాద్తో జరిగిన మునుపటి మ్యాచ్లో 44 పరుగుల కీలక ఇన్నింగ్స్ను ఆడాడు. అలాగే సీఎస్కేపై కూడా 21 పరుగులు చేశాడు.

కాగా, డేవిడ్ మిల్లర్ జట్టుకు దూరమైన విషయాన్ని కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. పంజాబ్తో మ్యాచ్ సందర్భంగా ఇన్నింగ్స్ విరామంలో అతడు ఈ విషయాన్ని తెలిపాడు. ఈ సందర్భంగా తమ జట్టు 199 పరుగుల భారీ స్కోర్ చేయడంలో కెప్టెన్ శుభ్మన్ గిల్ ఇన్నింగ్స్ కారణమని కేన్ మామ పేర్కొన్నాడు. గిల్ 48 బంతుల్లోనే 89 పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఇంత భారీ స్కోర్ చేసిన గుజరాత్కు ఓటమి తప్పలేదు.

200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్కు తొలి ఓవర్లో 13 పరుగులతో మంచి ఆరంభం లభించింది. అయితే, రెండో ఓవర్లోనే కెప్టెన్ శిఖర్ ధావన్ వికెట్ను ఉమేష్ యాదవ్ పడగొట్టాడు. బెయిర్స్టో, ప్రభ్సిమ్రన్లు కొన్ని బౌండరీలు కొట్టినా, పెద్దగా స్కోరు చేయలేకపోయారు. జీటీ క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూనే ఉంది. అదే సమయంలో పంజాబ్ మంచి స్కోరింగ్ రేటును కొనసాగించింది. చివరకు శశాంక్ సింగ్ 29 బంతుల్లో 61 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

మరోవైపు ఇంపాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 17 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. ఈ ఇద్దరూ బౌండరీలతో విరుచుకుపడడంతో పంజాబ్ మరో బంతి మిగిలి ఉండగానే టార్గెట్ను అందుకుంది. మూడు వికెట్ల తేడాతో ఘన సాధించింది. పంజాబ్ 4 మ్యాచుల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంటే.. గుజరాత్ కూడా 4 మ్యాచుల్లో రెండు విజయాలతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

సచిన్ కంటే గొప్పోడా?

## ఆయనే ధోనీ సారథ్యంలో ఆడాడు



ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు నిర్ణయంపై టీమిండియా మాజీ పేసర్ శ్రీశాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇది అనవసర రాద్ధాంతమని, హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఆడేందుకు రోహిత్ శర్మకు ఉన్న సమస్య ఏంటని ప్రశ్నించాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కరే.. ధోనీ సారథ్యంలో ఆడాడని, 2011 వన్డే ప్రపంచకప్ కూడా గెలిచాడని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్ కోసం ముంబై ఇండియన్స్.. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్గా ఉన్న హార్దిక్ పాండ్యాను క్యాష్ ట్రేడ్ డీల్ ద్వారా జట్టులోకి తెచ్చుకొంది. ఆ వెంటనే అతన్ని తమ సారథిగా ప్రకటించింది. టీమ్ భవిష్యత్తును దృ‌ష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ వివరణ ఇచ్చింది. అయితే ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు ఇవ్వడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీపై దుమ్మెత్తిపోస్తున్నారు. మ్యాచ్ల సందర్భంగా హార్దిక్ పాండ్యాను గేలి చేస్తూ.. దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు రోహిత్ శర్మ సైతం ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ నిర్ణయంపై అసంతృ‌ప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది అతను ముంబై ఇండియన్స్కు గుడ్బై చెప్పి మరో జట్టులోకి వెళ్లే అవకాశం ఉందని, జట్టు రెండుగా చీలిపోయిందనే పుకార్లు షికారు చేస్తున్నాయి. వీటిపై స్పందించిన ఇషాంత్ శర్మ ఘాటుగా బదులిచ్చాడు.'క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్.. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో ఆడటం మనమంతా చూశాం. మేం ప్రపంచకప్ కూడా గెలిచాం. హార్దిక్ పాండ్యా సారథ్యంలో రోహిత్ శర్మ ఆడాల్సి రావడంపై చాలా కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఇవేవి పట్టించుకోకుండా రోహిత్ శర్మ స్వేచ్ఛగా ఆడుతున్నాడు.'నాకు తెలిసినంతవరకు రోహిత్ ఎలాంటి కెప్టెన్సీ భారం లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలని చూస్తాడు. ఆరెంజ్ క్యాప్ కూడా అందుకోవచ్చు. అతనికి ఇది గొప్ప సీజన్గా నిలవనుంది. ఇన్నాళ్లు అతను ముంబై ఇండియన్స్ను ముందు ఉండి నడిపించాడు. ఇప్పుడు వెనుకాల ఉండి నడిపిస్తున్నాడు. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు.

రోహిత్ ఏ ఫ్రాంచైజీకి ఆడినా 100 శాతం తన ఎఫర్ట్ పెడుతాడు. ఈ సీజన్లో అతను భారీ స్కోర్ చేసే అవకాశం ఉంది.'అని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు.

# డేవిడ్ వార్నర్ ఫిక్సర్.. ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు!

సన్రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్, ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ఆరోపణలు చేశారు. సన్రైజర్స్ హైదరాబాద్కు డేవిడ్ వార్నర్ కెప్టెన్గా ఉన్నప్పుడు మ్యాచ్ ఫిక్సింగ్లకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ విషయంపై తాను సన్రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశానని చెప్పారు.

తన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన సన్రైజర్స్ హైదరాబాద్ డేవిడ్ వార్నర్ను జట్టు నుంచి తొలిగించిందని తెలిపారు. దానం నాగేందర్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా హాట్ టాపిక్గా మారాయి. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ సన్రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఉప్పల్ వేదికగా శుక్రవారం జరగనుంది.

బ్లాక్ టికెట్లపై..

ఈ మ్యాచ్ టికెట్ల కోసం సాధారణ క్రికెట్ అభిమానుల నుంచి సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఆసక్తి కనబర్చారు. ఈ డిమాండ్ను కొందరు కేటుగాళ్లు క్యాష్ చేసుకునే ప్రయత్నం చేశారు. బ్లాక్ మార్కెట్కు తెరలేపారు. ఈ టికెట్ల అమ్మకంపై ఓ తెలుగు టీవీ చానెల్తో మాట్లాడిన దానం నాగేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

సన్రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్తో పాటు హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావులపై విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ చెక్పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్లో టికెట్ల అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, క్రీడా మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.







కాంప్లమెంటరీ పాస్లు అమ్ముకుంటున్నారు..

హెచ్సీఏ కాంప్లమెంటరీ పాస్లను కూడా బ్లాక్లో అమ్ముతున్నారని ఆరోపించారు. హెచ్సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ హైదరాబాద్ క్రికెటర్లకు అవకాశం ఇవ్వకుంటే వచ్చే సీజన్ నుంచి ఉప్పల్ వేదికగా ఒక్క మ్యాచ్ కూడా ఆడనివ్వమని, తానే స్వయంగా అడ్డుకుంటానని హెచ్చరించారు.

హెచ్సీఏలో పెత్తనం చెలాయిస్తున్న కిరణ్, సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్లో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలన్నారు.

డేవిడ్ వార్నర్పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై అతని అభిమానులు ఘాటుగా స్పందిస్తున్నారు. ఉప్పల్ మ్యాచ్ టికెట్లు ఇవ్వలేదనే ఆక్రోశంతో దానం నాగేందర్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని, వినేవాడు ఉంటే ధోనీ కూడా ఫిక్సర్ అని చెబుతారని మండిపడుతున్నారు.

## ఐపీఎల్ చరిత్రలో సరికొత్త రికార్డ్..!!

పంజాబ్ కింగ్స్ మళ్లీ గెలువు బాట పట్టింది. వరుసగా రెండు మ్యాచ్లల్లో ఓడిన ఈ జట్టు గుజరాత్ టైటాన్స్ను అదరగొట్టింది. భారీ టార్గెట్ను ఛేదించింది. హ్యాట్రిక్ ఓటమి నుంచి తప్పించుకోగలిగింది. నాలుగు మ్యాచ్లల్లో రెండింట విజయాలను అందుకుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అయిదో స్థానంలో నిలిచింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో గురువారం రాత్ర జరిగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ను మట్టికరిపించింది పంజాబ్. మూడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత 20 ఓవర్లల్లో 199 పరుగుల భారీ స్కోర్ను సాధించింది. 48 బంతుల్లో నాలుగు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 89 పరుగులు చేసిన కెప్టెన్ శుభ్మన్ గిల్.. టాప్ స్కోరర్.

అనంతరం బ్యాటింగ్కు దిగిన పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు.. ఇంకా ఒక్క బంతి మిగిలివుండగానే ఈ టార్గెట్ను కొట్టిపడేశారు. 19.5 ఓవర్లల్లో 200 పరుగులు చేశారు. రెండు వరుస ఓటముల తరువాత గుజరాత్ టైటాన్స్ను వారి సొంత గడ్డపై ఓడించారు. ప్రత్యేకించి- డెత్ ఓవర్లల్లో విజృ‌ంభించి ఆడారు. ఈ మ్యాచ్లో భారత్కు చెందిన అన్క్యాప్డ్ ప్లేయర్లు శశాంక్ సింగ్, ప్రభ్సిమ్రాన్ సింగ్, అశుతోష్ రాణా అదరగొట్టారు. మ్యాచ్ గెలిచిందంటే వారి చలవే. శశాంక్ సింగ్- 29 బంతుల్లోనే 61, ప్రభ్సిమ్రాన్ సింగ్- 24 బంతుల్లో 35, అశుతోష్ రాణా- 17 బంతుల్లో 31 పరుగులు చేశారు. మ్యాచ్ను గెలిపించారు. ఈ మ్యాచ్ విజయంతో పంజాబ్ కింగ్స్ ఓ సరికొత్త రికార్డును తన సొంతం చేసుకుంది. ప్రత్యర్థి నిర్దేశించిన 200లు, అంతకంటే ఎక్కువ పరుగుల టార్గెట్ను అత్యధికసార్లు ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. మొత్తంగా ఆరు సార్లు 200+ పరుగుల టార్గెట్ను అందుకున్న జట్టుగా నిలిచింది. 17 సంవత్సరాల ఐపీఎల్ చరిత్రలో ఈ తరహా రికార్డును సాధించింది పంజాబ్ కింగ్స్ మాత్రమే. ఇలాంటి రికార్డ్ మరే జట్టుకూ లేదు. మోస్ట్ సక్సెస్ఫుల్ టీమ్గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ గానీ, ముంబై ఇండియన్స్ గానీ ఇలాంటి రికార్డునొకదాన్ని ఇప్పటిదాకా సృ‌ష్టించలేకపోయాయి. ఒక్కసారి కూడా ఐపీఎల్ ఛాంపియన్గా నిలవనప్పటికీ.. పంజాబ్ కింగ్స్ మాత్రం తన ఆటతీరుతో అదరగొడుతోంది.

# ఆర్సీబీతో మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు ఆర్ఆర్ సంచలన నిర్ణయం





ఐపీఎల్ 2024లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ శనివారం తన నాలుగో మ్యాచ్ ఆడబోతోంది. సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఎదుర్కొననుంది. జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియం దీనికి వేదిక. సాయంత్రం 7:30 గంటలకు ఈ పోరు మొదలవుతుంది. వీకెండ్ అయినప్పటికీ..రేవు ఒక్క మ్యాచే షెడ్యూల్ అయింది.

రాజస్థాన్ రాయల్స్ జైత్రయాత్ర సాగిస్తోంది ఈ టోర్నమెంట్లో. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్లనూ క్లీన్ స్వీప్ చేసింది. ఆరు పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ నెగ్గితే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంటుంది.

బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని డిపార్ట్మెంట్లల్లోనూ సత్తా చాటుతోంది. తొలుత బ్యాటింగ్కు దిగితే ప్రత్యర్థి జట్టును కట్టడి చేస్తోంది. ఛేజింగ్కు దిగితే విజృ‌ంభించి ఆడుతోంది. తొలి మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ను ఖంగు తినిపించింది. 20 పరుగుల తేడాతో విజయఢంకా మోగించింది. రెండో మ్యాచ్లో ఢిల్లీ కేపిటల్స్ను దెబ్బతీసింది. మూడో మ్యాచ్లో ముంబై ఇండియన్స్ను జయకేతనం ఎగురవేసింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కూడా ఈ మ్యాచ్ గెలిచి తీరాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు ఆడిన నాలుగింట్లో ఈ జట్టు గెలిచింది ఒక్కటంటే ఒక్కటే. మూడింట్లో ఓడింది. ప్రస్తుతం ఈ జట్లు ఖాతాలో ఉన్నవి రెండు పాయింట్లు మాత్రమే. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. ఇందులోనూ ఓడిందంటే పరువు పోగొట్టుకుంటుంది ఆర్సీబీ.

దూకుడు మీద ఉన్న రాజస్థాన్ రాయల్స్ను ఆర్సీబీ ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తి రేపుతోంది. ఈ పరిస్థితుల్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. శనివారం నాటి మ్యాచ్లో జెర్సీని మార్చివేసింది. పూర్తిగా పింక్ కలర్తో నిండివున్న జెర్సీతో బరిలోకి దిగబోతోంది.

దీనికి కారణం లేకపోలేదు. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ను తమ రాష్ట్రంలో నివసించే మహిళలందరికీ అంకితం ఇచ్చింది రాజస్థాన్ రాయల్స్. కొత్త జెర్సీని టీమ్ డైరెక్టర్ కుమార సంగక్కార ఆవిష్కరించారు కూడా. ఔరత్ హై తో భారత్ హై, పింక్ ప్రామిస్ కాన్సెప్ట్తో మ్యాచ్ ఆడబోతోందా జట్టు.

ఈ మ్యాచ్ కోసం విక్రయించే ప్రతి టికెట్పై వచ్చే మొత్తంలో 100 రూపాయలను మహిళ సంక్షేమానికి కేటాయిస్తుంది రాజస్థాన్ రాయల్స్. రాయల్ రాజస్థాన్ ఫౌండేషన్కు ఈ మొత్తాన్ని చెల్లిస్తుంది. గ్రామీణ మహిళలకు ఆర్థిక చేయూతను కల్పించడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు. అలాగే రెండు ఇన్నింగుల్లోనూ సిక్స్ పడిన ప్రతీసారి సంబార్ రీజియన్లోని ప్రతి ఆరు ఇళ్లల్లో సోలార్ పవర్ ద్వారా దీపాలను వెలగిస్తుంది.

# ఆలీ చేతులమీదగా అతియాస్ కిచెన్ ప్రారంభం



ఏప్రిల్ 5 శుక్రవారం గండిపేట మెయిన్ రోడ్, షాప్ నంబర్ 6లో అతియాస్ కిచన్ ని సినీ నటులు ఆలీ, సతీమణి జుబెదా ఆలీతో ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రాండ్‌గా ప్రారంభించడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ఆలీ కుటుంబం ఈరోజు ఇఫ్తార్ విందుని అతియాస్ కిచెన్ లో కుటుంబ సమేతంగా విచ్చేసి, సాయంత్రపు అల్లా ప్రార్థన అనంతరం ప్రారంభించారు..ఆలీ మాట్లాడుతూ: నాకు షేక్ యూసఫ్, అతియా ఇద్దరూ మలేసియాలో పరిచయం, అక్కడ కూడా వీరికి హోటల్స్ ఉన్నాయి, కానీ ఇండియాలో హైదరాబాద్లో కిచెన్ ఓపెన్ చెయ్యాలని ఎప్పుడో అన్నారు, 2023 డిసెంబర్ లోనే ప్రారంభం అవ్వాలిసింది, కానీ ఇప్పుడు ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వీరి దగ్గర ఇండో, అరబిక్ రుచులే కాక్కుండా ఢిల్లీ రుచులు, నెల్లూరు రుచులు కూడా అద్భుతంగా ఉంటాయి, మొన్న మా ఇంటికి నెల్లూరు స్టైల్ లో వంటలు చేసి పంపారు.. నిజంగా అద్భుతంగా ఉన్నాయి ఆ టేస్టు..

జుబెదా ఆలీ మాట్లాడుతూ.. భోజన ప్రియులకు అతియాస్ కిచెన్ అనేది మంచి వేదిక, నార్త్ ఇండియన్, అరబిక్, వెజ్, నాన్ వెజ్ అన్ని రకాల రుచులు వీరి దగ్గర ఉన్నాయి.. మండీ కూడా ఇక్కడ చాలా స్పెషల్, కోకాపేటలో మెయిన్ సెంటర్ లో ఇంత పెద్ద కిచెన్ పెట్టడం నిజంగా హ్యాపీగా ఉంది.

# మాస్ దర్శకులంతా వెంటపడుతున్నారు

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం ఎన్నడూ లేనంత ఉత్సాహంతో సినిమాలు చేస్తు న్నారు. అలాగే ఆయన నటించే ప్రతీ సినిమా వరుస సక్సెస్‌లు అందుకుంటు న్నారు. చాలా కాలం తర్వాత ఆయన కెరియర్ లో హ్యాట్రిక్ హిట్స్ వచ్చాయి. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో సూపర్ హిట్స్ అందుకొని జోరు మీద ఉన్నారు. బాలయ్యను ఎలా చూపిస్తే ఆడియన్స్ కి నచ్చుతుందనేది దర్శకులకి ఒక స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మాస్ యాక్షన్ ప్యాక్ట్ కథలతోనే సినిమాలు చేయడా నికి దర్శకులు ఆసక్తి చూపిస్తున్నారు. బాలకృష్ణ కూడా టాలెంటెడ్ డైరెక్టర్స్‌కి అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో చేస్తున్న సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. బాలకృష్ణ కెరియర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. దీని తర్వాత తనకి హ్యాట్రిక్ హిట్స్ ఇచ్చిన బోయపాటి దర్శక త్వంలో అఖండ సీక్వెల్ చేయనున్నాడు. ఈ సినిమాకి కథని సిద్ధం చేసుకునే పనిలో బోయపాటి ఉన్నారు. త్వరలో ఈ సినిమాకి సంబందించిన అప్‌డేట్ వస్తుందని టాక్ వినిపిస్తోంది. తరువాత హరీష్ శంకర్ దర్శకత్వంలో కూడా అలా సినిమా చేయనున్నాడు. అయితే మూవీ స్టార్ట్ అయ్యేసరికి సమయం పట్టొచ్చు. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో కూడా ఒక పౌరాణిక చిత్రం చేయాలనే ప్లాన్ లో ఉన్నారంట. దీనికి చాలా సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం త్రివిక్రమ్ బన్నీ కోసం కథ సిద్ధం చేస్తున్నారు. ఇక మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో కూడా మరో సినిమా చేయడానికి ఒకే చెప్పారు. వీరి కలయికలో వచ్చిన భగవంత్ కేసరి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అనిల్ వెంకటేష్‌తో సినిమా చేస్తున్నాడు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కూడా బాలకృష్ణ ఒక మూవీ చేయాల్సి ఉంది. ఈ సినిమాలు అన్ని బ్యాక్ టూ బ్యాక్ ఉండొచ్చని. బాలయ్య లైన్ అప్‌లో ఉన్న దర్శకులతో పర్ఫెక్ట్ మాస్ సినిమాలు పడితే 200 కోట్ల కలెక్షన్స్ సునాయాసంగా అందుకుంటారనే మాట వినిపిస్తోంది. నందమూరి అభిమానులు కూడా బాలకృష్ణను పాన్ ఇండియా స్టార్‌గా చూడాలని ఆశ పడుతున్నారు.



# భవనమ్ స్టన్నింగ్ ఫస్ట్ లుక్



అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముం దుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శం కర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శక త్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

తాజాగా 'భవనమ్' ఫస్ట్ లుక్, టీజర్‌ని విడు దల చేశారు మేకర్స్. ఫస్ట్ లుక్ పోస్టర్ లో సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరి సత్తి, అజయ్ ఇలా ప్రధాన తారాగణం అంతా స్టన్నింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో చూస్తుండటం, బ్యాక్ డ్రాప్‌లో పెద్ద 'భవనమ్' కనిపించడం ఆసక్తికరంగా వుంది..

'ది హాంటెడ్ హౌస్' అనే ట్యాగ్ లైన్‌తో రూపొం దిన ఈ చిత్రం టీజర్ సస్పెన్స్ థ్రిల్లింగ్ హారర్ తో పాటు హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఎక్సయిటింగ్ కంటెంట్‌తో ఈ సినిమాని తీర్చిదిద్దారని టీజర్ చూస్తే అర్ధమౌతుంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, తాగుబోతు రమేష్ , బిత్తిరి సత్తి.. పాత్రలన్నీ హిలేరియస్ గా వుంటూనే థ్రిల్‌ని పంచాయి. నేపథ్యం సంగీతం బ్రిలియంట్‌గా వుంది. హారర్‌ని ఎలివేట్ చేసింది. విజువల్స్, నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. మొత్తానికి ఇంట్ర స్టింగ్ ఫస్ట్ లుక్, టెర్రిఫిక్ టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచాయి. ఈ చిత్రంలో గెటప్ శీను, మురళీ గౌడ్, జీవన్ నాయుడు, శ్రవణ్, నాగ మహేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందిస్తు న్నారు. మురళీమోహన్ రెడ్డి ఎస్ డీవోపీగా పని చేస్తున్నారు.

# 'కృష్ణమ్మ' రిలీజ్

పక్కా కమర్షియల్ సినిమా అయినా, ఎక్స్ పెరిమెంటల్ మూవీ అయినా నటనకు ప్రాధాన్య ముందంటే, ఆటోమేటిగ్గా అందరి చూపులూ హీరో సత్యదేవ్ వైపు తిరగాల్సిందే. సినిమా రంగంలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా, ఒక్కో మెట్టూ ఎక్కుతూ తానేంటో ప్రూవ్ చేసుకుంటున్నారు హీరో సత్యదేవ్. ఆయన నటించిన లేటెస్ట్ సినిమా కృష్ణమ్మ. రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా కృష్ణమ్మ మూవీ తెరకెక్కుతోంది. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ పతాకంపై రూపొందిస్తున్నారు. కొరటాల శివ సమర్పిస్తున్న సినిమా ఇది. కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 3 గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా...



నిర్మాత కృష్ణ కొమ్మలపాటి మాట్లాడుతూ "రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కించిన సినిమా ఇది. టైటిల్ కృష్ణమ్మ అని ఎందుకు పెట్టామో, సినిమా చూసినప్పుడు ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది. నటనకు ప్రాధాన్య మున్న పాత్రలను సెలక్ట్ చేసుకుంటూ, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందిన సత్యదేవ్ కచ్చితంగా ఈ సినిమాతో మరో రేంజ్‌కి చేరుకుంటారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి, పాటలకి చాలా మంచి స్పందన వస్తోంది. కాలభైరవ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి వేసవి కానుకగా మే 3న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని అన్నారు.

దర్శకుడు వి.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ "స్నేహానికి ఉన్న విలువను ఈ చిత్రంలో చూపిస్తున్నాం. టైటిల్ సాంగ్‌లోనే హీరోకి, అతని స్నేహితుల మధ్య ఉండే అనుబంధాన్ని చూపించాం. ఇంటెన్స్ థ్రిల్లర్ కథతో ఈ చిత్రం రూపొందుతోంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సమ్మర్‌కి ఓ బెస్ట్ సినిమా చూశామనే భావన ప్రేక్షకులకు తప్పక కలుగుతుంది" అని చెప్పారు.

# పవర్‌ఫుల్ శ్రీవల్లిగా రష్మిక



ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప–2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న పుష్ప–2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. అయితే పుష్ప ది రైజ్ చిత్రంలో శ్రీవల్లిగా నటించి తన నటనతో అందర్నీ అలరించి నేషనల్ క్రష్‌గా మారిపోయిన రష్మిక మందన్న పాత్ర పుష్ప–2 ది రూల్‌లో తనదైన పర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకోబోతుంది. ఈ రోజు రష్మిక మందన్న పుట్టినరోజు సందర్భంగా పుష్ప –2లో ఆమె పాత్ర గెటప్‌ను రివీల్ చేస్తూ ఓ స్టనింగ్ పోస్టర్‌ను వదిలారు మేకర్స్. ఈ పోస్టర్ చూసిన వాళ్లంతా రష్మిక ఈ చిత్రంలో పవర్‌ఫుల్‌గా కనిపించబోతుందని అంటున్నారు. ఏప్రిల్ 8న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపిన అశోక్ గల్లా

యువ కథానాయకుడు అశోక్‌గల్లా తన తదుపరి చిత్రం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. సితార పతాకంపై ప్రొడక్షన్ నెం.27గా ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. ఏప్రిల్ 5న అశోక్‌గల్లా పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ప్రేమ, హాస్యం మేళవింపుతో ఈ తరం మెచ్చే అందమైన కథతో రాబోతుంది. చిత్ర ప్రకటనకు సంబంధించి విడుదల చేసిన పోస్టర్‌ను బట్టి చూస్తే.. ఈ చిత్ర కథ అమెరికాలో జరుగుతుందని అర్థమవుతోంది. "ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ"తో కూడిన పోస్టర్ డిజైన్ ఆకట్టుకుంటోంది. "హ్యాపీ బర్త్‌డే అశోక్" అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసింది



చిత్ర బృందం. అలాగే ఇది నేటి తరం యువతకు సులభంగా చేరువయ్యే చిత్రంగా కనిపిస్తోంది. 'ప్రేమమ్', 'భీష్మ', 'భీమ్లా నాయక్', 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి విజయవంతమైన చిత్రాలతో అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే సినిమాలను అందించే నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్.. అనతి కాలంలోనే తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థలలో ఒకటిగా ఎదిగింది. అలాంటి సితార సంస్థ నుంచి వస్తున్న సినిమా కావున, యువత మెచ్చే అంశాలతో పాటు కుటుంబ సమే తంగా చూసి ఆనందించేలా ఉంటుందని ఆశించవచ్చు. నిర్మాతలు ఇంకా ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించ లేదు కానీ ఈ చిత్రం ఖచ్చితంగా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 'లవర్'లో తన నటనతో విమ ర్శకుల మరియు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'మ్యాడ్' మూవీ ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఉద్భవ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.

# మంజుమ్మల్ బాయ్స్‌కు క్రిస్ప్ రన్‌టైమ్ లాక్డ్

దర్శకుడు చిదంబరం మలయాళ సెన్సేషన్ 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో సెన్సార్‌తో సహా అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేసింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చింది. 2గంటల 15నిమిషాల క్రిస్ప్ రన్‌టైమ్ లాక్ చేశారు. ప్రముఖ పాన్–ఇండియా ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి తెలుగు హక్కులను సొంతం చేసుకుని, ఈ ఇండియన్ బాక్సాఫీస్ సెన్సేషన్‌ని తెలుగు ప్రేక్షకుల ముం దుకు తీసుకువస్తోంది. పరవ ఫిలింస్ బ్యానర్‌పై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని ఈ చిత్రాన్ని నిర్మించారు. మంజుమ్మల్ బాయ్స్ 2006లో కొడైకెనాల్ లోని గుణకేవ్‌లో చిక్కుకున్న స్నేహి ఓతుడిని రక్షించిన మంజుమ్మెల్ అనే గ్రామానికి చెందిన యువకుల నిజ జీవిత అనుభవం ఆధారంగా రూపొందించబడిన సర్వైవల్ థ్రిల్లర్.



# 'దేవకీ నందన వాసుదేవ' ప్రోమో



'హీరో' చిత్రంతో సక్సెస్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'దేవకీ నందన వాసుదేవ'చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. గతంలో కథానాయకుడి పాత్రను పరిచయం చేసిన టీజర్ సినిమా ప్రిమైజ్ ని ప్రజెంట్ చేసింది. టీజర్ కు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా సర్ప్రైజ్ ట్రీట్‌తో ముందుకు వచ్చారు మేకర్స్. ఏమయ్యిందే ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు.ఇటీవలి కాలంలో అనేక చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బీట్‌లతో అద్భుతమైన పాటని అందించారు. ఈ పాట అశోక్ గల్లా తన లవ్ వారణాసి మానస పట్ల చూపుతున్న ఆరాధ నను చూపుతుంది. ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ తమ రిలేషన్ ని సీక్రెట్‌గా వుంచుతారు. ఈ పాటలో అశోక్ గల్లా ఆనందంగా కనిపిం చగా, వారణాసి మానస అందంగా ఉంది. వీరి జోడి తెరపై ఆకర్షణీయంగా కనిపించింది. త్వరలోనే ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# "ది గర్ల్ ఫ్రెండ్" స్పెషల్ పోస్టర్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక సింపుల్ మేకోవర్ లో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. "ది గర్ల్ ఫ్రెండ్" లో ఆమె కాలేజ్ స్టూడెంట్ గా నటిస్తున్నట్లు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఇప్పటికి 60 శాతం షూటింగ్ పూర్తయింది.



# 'సారంగదరియా' ఇన్‌స్పిరేషనల్ సాంగ్

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకం పై చల్లపల్లి చలపతిరావు గారి దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. ఎం. ఎబెనెజర్ పాల్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమా నుంచి శుక్రవారం మేకర్స్ 'అందుకోవా...' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. విలక్షణ నటుడు, హీరో నవీన్ చంద్ర చేతుల మీదుగా పాట విడుదలైంది. సాంగ్‌ను విడుదల చేసిన నవీన్ చంద్ర 'సారంగదరియా' చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. అందుకోవా..' అనే లిరికల్ సాంగ్ విషయానికి వస్తే.. పాటను లెజెండ్రీ సింగర్ కె.ఎస్.చిత్ర ఆలపించారు. ఇదొక ఇన్‌స్పిరేషనల్ సాంగ్. ఏదైనా లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఇబ్బందులు వస్తాయి. కానీ చాలా ధైర్యంగా ముందుకు సాగాలని చెప్పేలా, స్ఫూర్తిని నింపేలా పాట ఉంది. రాంబాబు గోశాల పాటను రాశారు. ఈ సందర్భంగా...



చిత్ర నిర్మాతలు ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ " మా 'సారంగదరియా' సినిమా నుంచి 'అందుకోవా..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేసిన హీరో నవీన్ చంద్రగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.లెజెండ్రీ సింగర్ చిత్రగారు మా పాటను పాడటం మాకెంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం" అన్నారు. డైరెక్టర్ పద్మారావు అబ్బిశెట్టి(పండు )మాట్లాడుతూ "'సారంగదరియా' మూవీ తో దర్శకుడిగా పరిచయమవుతున్నాను. ఒక మధ్యతరగతి ఫ్యామిలీ లో జరిగిన కొన్ని ఘర్షణల తో కథ ఉంటుంది. చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. మా మూవీ నుంచి చిత్రగారు పాడిన 'అందుకోవా..' పాటను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉంది. పాటను విడుదల చేసిన హీరో నవీన్ చంద్రగారికి స్పెషల్ థాంక్స్" అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.